ప్రజాశక్తి

సోమవారం 16 జూన్ 2025 8 పేజీలు

గుంటూరు పల్నాడు

నిలిచిన ఇసుక తవ్వకాలు

వర్షాకాలంలో ముందస్తు నిల్వలు - పూర్తిస్థాయిలో కొరవడిన సన్నద్ధత

ప్రజాశక్తి-గుంటూరు జిల్లాప్రతినిధి

వర్షాకాలం ప్రారంభం కావడంతో ఆదివారం నుంచి జిల్లాలో ఇసుక తవ్వకాలు నిలిచిపోయాయి. నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ ఆదేశాల మేరకు ఈనెల 15 నుంచి అక్టోబరు చివరి వారం వరకు ఇసుక తవ్వకాలు నిలిపివేస్తున్నట్టు అధికారులు తెలిపారు. వర్షాకాలంలో నిర్మాణాలకు ఆటంకం కల్గకుండా ఉండేందుకు వీలుగా గుంటూరు, పల్నాడు జిల్లాల్లోని రీచ్‌ల వద్ద ముందస్తుగా నిల్వ చేసుకోవాలని మైనింగ్ అధికారులకు ప్రభుత్వం సూచించింది. గుంటూరు, పల్నాడు జిల్లాల్లో రెండు లక్షల టన్నుల ఇసుక నిల్వ చేయాలని ఉన్నతాధికారులు ఆదేశించారు. ప్రధానంగా వర్షాకాలంలో కూడా ప్రభుత్వ భవనాలు, పాఠశాలలు, వాణిజ్య భవనాలతో పాటు రాజధానిలోని నిర్మాణాలకు అత్యవసరంగా లక్ష టన్నుల నిల్వ ఉంచాలని సూచించారు. అయితే అధికారులు రెండు జిల్లాల పరిధిలో లక్షన్నర టన్నుల నిల్వ ఉంచినట్టు తెలిసింది. అచ్చంపేట, అమరావతి, తుళ్లూరు, తాడేపల్లి, కొల్లిపర మండలాలోని దాదాపు 20 రీచ్‌లలో ఇసుక నిల్వలపై రూపొందించిన అంచనాల ప్రకారం దాదాపు రెండున్నర లక్షల టన్నుల ఇసుక నిల్వ ఉన్నట్టు తెలిసింది. రాజధానిలోని నిర్మాణాలకే

2లో

మహాసభ ముగింపులో మాట్లాడుతున్న సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్.నర్సింగరావు

ఐక్యపోరాటాలతోనే హక్కుల సాధన

యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ యూనియన్ మహాసభలో నాయకులు

ప్రజాశక్తి-గుంటూరు

విద్యుత్ రంగం ప్రైవేటుపరం కాకుండా కాపాడుకోవటానికి ఉద్యోగులు, కార్మికులు, వినియోగదారులు ఐక్య పోరాటాలు చేపట్టాలని సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్.నర్సింగారావు పిలుపునిచ్చారు. రెండ్రోజులపాటు స్థానిక బ్రాడీపేటలోని గుర్రం జాషువా విజ్ఞాన కేంద్రంలో నిర్వహించిన యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర 11వ మహాసభ ఆదివారం ముగిసింది. ఈ సందర్భంగా నర్సింగరావు మాట్లాడుతూ కార్మిక రాజ్యం స్థాపనే సిఐటియు లక్ష్యమన్నారు. నేటి పాలకులు పెట్టుబడిదారులకు కొమ్ము కాస్తున్నారన్నారు. ఒకప్పుడు మేమూ కార్మిక పక్షపాతం అని ప్రభుత్వాలు చెప్పుకునేవనీ...నేడు బహిరంగంగానే కార్పొరేట్లకు మద్దతు పలుకుతూ కార్మికుల సంక్షేమాన్ని విస్మరిస్తున్నాయని చెప్పారు. సమ్మెలకు, యూనియన్లు పెట్టుకోవటానికి పాలకులు వ్యతిరేకమన్నారు. పనిగంటలు పెంచుతూ కార్మికుల్ని ఆధునిక బానిసలుగా మార్చుతున్నారన్నారు. విద్యుత్ రంగంలో పర్మినెంట్ ఉద్యోగుల నియామకాలు చేపట్టకుండా పెద్ద ఎత్తున తాత్కాలిక ప్రాతిపదికన నియామకాలు చేపడుతూ వారితో వెట్టిచాకిరీ చేయిస్తున్నారని, చాలీచాలని వేతనాలతో కార్మికులకు కొనుగోలు శక్తి లేక, అభివృద్ధి నిలిచిపోతోందని వివరించారు. ఈ విధానాలకు వ్యతిరేకంగా, స్పష్టమైన ప్రత్యామ్నాయంతో పోరాడుతున్న ఏకైక సంఘం సిఐటియు అని తెలిపారు. పైరవీలు, మోసకారులు సంఘాలు పెడుతున్న నేపథ్యంలో వారి పట్ల

2లో

8లో

మెరుగైన విద్యాబోధనతో ఉత్తమ ఫలితాలు

ఇంటర్మీడియట్ మొదటి ఏడాది ఫలితాలలో 13వ స్థానం, ద్వితీయ సంవత్సర ఫలితాలలో 12వ స్థానం

ప్రజాశక్తితో పల్నాడు జిల్లా డిఐఇఒ ఎం.నీలావతిదేవి

డబ్బు మింగేసి.. ఇళ్లను వదిలేసి..

- జగనన్న కాలనీ లబ్ధిదార్లకు కాంట్రాక్టర్ల టోకరా
- పొదుపు సంఘాల మహిళల అదనపు ప్రోత్సాహకం స్వాహా
- కూటమి ప్రభుత్వంలోనూ లబ్ధిదార్లకు దక్కని ఊరట

ప్రజాశక్తి - తెనాలి

జగనన్న కాలనీ లబ్ధిదారులకు కాంట్రాక్టర్లు టోకరా వేశారు. కాలనీలలో గృహ నిర్మాణాలకు ఒప్పందం కుదుర్చుకున్న కాంట్రాక్టర్లు లబ్ధిదారులకు చెందిన సొమ్మును స్వాహా చేసి, అరకొరగా పనులు చేసి వదిలేశారు. లబ్ధిదారుల సొమ్మును కాంట్రాక్టర్ల ఖాతాలకు మళ్లించడం అధికారులు చేసిన ఘనకార్యమైతే, ఇప్పటికీ పనులు చేయకుండా సొమ్ములు జేబులో వేసుకుని దర్జాగా వ్యవహరిస్తున్న కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోపోవడం మరింత విమర్శలకు తావిస్తోంది.

గత ప్రభుత్వ హయాంలో నియోజకవర్గంలో దాదాపు 27 వేల మందికి జగనన్న కాలనీ పేరిట ఇళ్ల స్థలాలు కేటాయించారు. గృహ నిర్మాణాలకు కూడా లబ్ధిదారులు, కాంట్రాక్టర్లు ముందుకు

2లో

సిరిపురం లేఔట్ లో అసంపూర్తిగా నిలిచిన ఇల్లు

పారిశ్రామిక అభివృద్ధికి కృషి

అధికారులతో కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి పీయుష్ గోయల్ సమీక్ష - కేంద్ర మంత్రి చంద్రశేఖర్, రాష్ట్ర మంత్రి భరత్ హాజరు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లాప్రతినిధి

రాష్ట్రంలో పరిశ్రమల అభివృద్ధి, ఎగుమతుల ప్రోత్సాహం, కేంద్ర-రాష్ట్ర భాగస్వామ్యంతో ఏర్పాటు చేస్తున్న మూడు పారిశ్రామిక కారిడార్ల అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నట్టు కేంద్ర వాణిజ్య పరిశ్రమల శాఖ మంత్రి పియుష్ గోయల్ చెప్పారు. గుంటూరులోని టుబాకో బోర్డు కార్యాలయంలోని ఆదివారం ఆయన అధికారులతో సమీక్షించారు. కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్య శాఖ మంత్రి టిజి భరత్‌లతో కలిసి నేషనల్ ఇండస్ట్రియల్ కారిడార్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఎన్ఐసిడిసి), టుబాకో బోర్డు, నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ డిజైన్ (ఎన్ఐడి)పై సంబంధిత శాఖల అధికారులతో సమీక్షించారు. రాష్ట్రంలో వివిధ రంగాలకు మౌలిక సౌకర్యాల కల్పన, టూరిజం, డిఫెన్స్, ఏరోస్పేస్, కెమికల్స్ వంటి వైవిధ్యమైన పరిశ్రమల అభివృద్ధిపై చర్చించారు. పలు అంశాలపై అధికారులు ఆయనకు పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా ఆయా రంగాల్లోని పురోగతిని వివరించారు. రాష్ట్రంలో కేంద్ర,

2లో

అర్హులందరీ 'తల్లికి వందనం' ఇవ్వాలి

ప్రజాశక్తి-గుంటూరు

ఎన్నికల హామీని విస్మరించి, తల్లికి వందనం పథకానికి పరిమితులు విధించటం మోసపూరిత చర్యని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం.కిరణ్ అన్నారు. తల్లికి వందనం పథకాన్ని పూర్తి స్థాయిలో అమలు చేయాలని గుంటూరులో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా కిరణ్ మాట్లాడుతూ గతేడాది తల్లికి వందనం ఇవ్వలేదన్నారు. ఈ ఏడాదైనా ఇస్తారని ఎదురు చూస్తుంటే కొర్రీలు పెట్టి అర్హులకు పథకాన్ని దూరం చేస్తున్నారన్నారు. రూ.15 వేలు ఇస్తామని, రూ.13 వేలే జమ చేశారని, మిగిలిన రూ.2 వేలు కళాశాల, స్కూల్ అభివృద్ధి పేరుతో మినహాయించారని అన్నారు. 300 యూనిట్లు విద్యుత్ వినియోగం, నాలుగు చక్రాల వాహనం నిబంధనలు సడలించాలని కోరారు. ఒకే కుటుంబంలో ఎంత మంది ఉన్నా పథకం ఇస్తామని చెప్పిన ప్రభుత్వం డిగ్రీ విద్యార్థి, పాఠశాల విద్యార్థి ఒకే కుటుంబంలో ఉంటే ఒకరికే ఇస్తామని, ఫీజు రీయింబర్స్‌మెంట్‌తో లింకు పెట్టటం సరికాదని అన్నారు. ఎన్నికల హామీ ప్రకారం అర్హులందరికీ వర్తిం చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు కె.కవిత, నగర ఉపాధ్యక్షులు షంషీర్ సుభాని, నాయకులు గంగాధర్, సంతోష్, రవి, అర్జున్, విద్యార్థులు పాల్గొన్నారు.

పారిశ్రామిక అభివృద్ధికి కృషి

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్ర ప్రభుత్వ భాగస్వామ్యంతో ఏర్పాటు చేస్తున్న మూడు పారిశ్రామిక పార్కుల పనుల పురోగతిపై సమీక్షించారు. పారిశ్రామిక కారిడర్లలో పారిశ్రామిక వేత్తలను ఆకర్షించేలా మౌలిక సౌకర్యాలను పూర్తి చేసి పరిశ్రమలను ఏర్పాటు చేయించి రాష్ట్రంలోని యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు. రాష్ట్రంలో అద్భుతమైన నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ డిజైన్ క్యాంపస్ ఉందని, భవిష్యత్‌లో ఇది సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్‌గా రూపుదిద్దుకుంటుందని అన్నారు. తొలుత టుబాకో బోర్డు కార్యాలయం మంత్రి పియూష్ గోయల్‌కు కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, రాష్ట్ర మంత్రి టిజి భరత్, జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి, టుబాకో బోర్డు చైర్మన్ యశ్వంత్ కుమార్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ బి.విశ్వశ్రీ, సంయుక్త కలెక్టర్ ఎ.భార్గవ్ తేజ, ఎమ్మెల్యే జి.మాధవి, మేయరు కె.రవీంద్ర, డిసిఎంఎస్ చైర్మన్ వి.హరిబాబు, డిప్యూటీ మేయరు సజీలా స్వాగతం పలికారు.

ఘనంగా రాజమల్లేశ్వర స్వామి ఆలయ వార్షికోత్సవం

ప్రజాశక్తి - తుళ్లూరు

మండలంలోని దొండపాడు గ్రామంలో భ్రమరాంబ సమేత రాజమల్లేశ్వర స్వామి దేవాలయం 10వ వార్షికోత్సవం ఆదివారం ఘనంగా నిర్వహించారు. టిటిడి బోర్డు సభ్యులు నన్నపనేని సదాశివరావు ముఖ్య అతిథిగా కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అన్నదానం ఏర్పాటు చేశారు. ఆలయాన్ని ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్ సందర్శించారు.

మాచర్లలో నేడు మెగా జాబ్‌మేళా

ప్రజాశకి - మాచర్ల

పట్టణంలోని బస్టాండ్ ఎదురుగా ఉన్న ఎస్వీఆర్ డిగ్రీ కళాశాలలో ఏపీ స్కిల్ డెవలప్మెంట్ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహిస్తున్న మెగా జాబ్ మేళాను యువత సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి సూచించారు. ఈ మేరకు ఆదివారం ఒక ప్రకటన జారీ చేశారు. యువత ఉపాధే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని, ఆ సంకల్పంతోనే మాచర్ల నియోజకవర్గ పరిధిలో వరుసగా జాబ్ మేళాలను నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ఈ జాబ్ మేళా ద్వారా ఏపీ, తెలంగాణ ప్రాంతాల్లో కార్పొరేట్ రంగ సంస్థల్లో నిరుద్యోగ యువతీ, యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నామని, బ్యాంకింగ్, విద్యా, ఫార్మా, ఆటోమొబైల్, ఆగ్రికల్చర్ రంగాల్లో దాదాపు 600కు పైగా ఉద్యోగాలను భర్తీ చేసుకునేందుకు సంస్థలు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు.

పివా మంగళగిరి అధ్యక్షులుగా లక్ష్మీ పెరుమాళ్లు

ప్రజాశక్తి - మంగళగిరి

పద్మశాలి ఇంటర్నేషనల్ వెల్ఫేర్ అసోసియేషన్ (పివా) మంగళగిరి బ్రాంచ్ అధ్యక్షులుగా తాటిపాముల లక్ష్మీ పెరుమాళ్లు నియమితులయ్యారు. అసోసియేషన్ సమావేశం స్థానిక షరాఫ్ బజార్ డాంగే కాంప్లెక్స్ ఆవరణలో అధ్యక్షులు అవ్వారు సత్య గోపాల్ డాంగే అధ్యక్షతన జరిగింది. వయసు రీత్యా ఆరోగ్య కారణాల వల్ల అసోసియేషన్‌కు తన సహకారం అందించలేకపోతున్నానని, తాటిపాముల లక్ష్మీ పెరుమాళ్ళును అధ్యక్షులుగా తాను ప్రతిపాదన చేస్తున్నానని తెలపగా మిగతావారు ఏకగ్రీవంగా ఆమోదించారు. 13 ఏళ్లపాటు అసోసియేషన్‌కు సహకరించిన డాంగేను సభ్యులు అభినందించారు. లక్ష్మి పెరుమాళ్లు మాట్లాడుతూ పివాకు తన పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. సమావేశంలో మంగళగిరి బ్రాంచ్ ప్రధాన కార్యదర్శి గుత్తికొండ ధనుంజయరావు, పద్మశాలి ఇంటర్నేషనల్ వెల్ఫేర్ అసోసియేషన్ కేంద్ర కమిటీ ప్రధాన కార్యదర్శి విన్నకోట వెంకటేశ్వర్లు, కోశాధికారి నీలి కనకదుర్గ ప్రసాద్, సహాయ కార్యదర్శి మురుగుడు లక్ష్మీనారాయణ, కేంద్ర కమిటీ సభ్యులు అందే వెంకన్న, మంగళగిరి బ్రాంచ్ కోశాధికారి బట్టు నారాయణరావు, సహాయ కార్యదర్శి గోలి మోహన్ రావు, నందం బాబురావు కొల్లి పూర్ణ పాల్గొన్నారు.

డబ్బు మింగేసి.. ఇళ్లను వదిలేసి..

(మొదటి పేజీ తరువాయి)

రావడంతో చకచకా ఒప్పందాలు జరిగాయి. పట్టణ పరిధిలో ప్రభుత్వం కేటాయించిన ఇళ్ల స్థలాలు, మంజూరు చేసిన గృహాలను పరిశీలిస్తే అధికారుల గణాంకాల ప్రకారం నేలపాడు-1లో 5715 ప్లాట్లు కేటాయించగా 2131 గృహాలు, నేలపాడు-2 లో 1982 ప్లాట్లు కేటాయించగా 1725 గృహాలు, బుర్రిపాలెం లే అవుట్‌లో 9812 ప్లాట్లు కేటాయించగా, 3223 గృహాలు, పెదరావూరు-1లో 3792 ప్లాట్లు కేటాయించగా 1802 గృహాలు, పెదరావూరు-2లో 2603 ప్లాట్లు కేటాయించగా 1033 గృహాలు మంజూరయ్యాయి. గృహ నిర్మాణాలకు ప్రభుత్వం యూనిట్ ఖరీదు కింద రూ.1.80 లక్షలు మంజూరు చేయగా, దీనికి అదనంగా పొదుపు సంఘాల మహిళలకు రూ.35 వేల చొప్పున ప్రభుత్వం విడుదల చేసింది. అయితే పొదుపు సంఘాల మహిళలకు అదనంగా మంజూరైన రూ.35 వేలను గృహ నిర్మాణాలకు ముందుకు వచ్చిన 15 మంది కాంట్రాక్టర్ల ఖాతాలకు అధికారులు జమ చేశారు. ఆ మొత్తం విలువ దాదాపు రూ.2.75 కోట్లు. ఈ సొమ్ముతో చేయాల్సిన పనులలో కాంట్రాక్టర్లు రూ.1.56 కోట్ల విలువైన పనులు పూర్తి చేయగా, రూ.1.19 కోట్లు కాంట్రాక్టర్ల వద్ద ఉండిపోయాయి. వాస్తవానికి ఈ సొమ్ముతో కాంట్రాక్టర్లు ఐదు పిల్లర్లు, రూఫ్ టాప్, మరుగుదొడ్డికి సీటు బిగించాల్సి ఉంది. అందుకు కాంట్రాక్టర్లు సుముఖత వ్యక్తం చేయడంతోనే అధికారులు వారి ఖాతాలకు సొమ్మును జమ చేసినట్లు చెబుతున్నారు. అయితే అందుకు భిన్నంగా అసంపూర్తిగా పనులు చేసిన కాంట్రాక్టర్ల వద్ద నగదు మిగిలిపోయిందని, దానిని తిరిగి చెల్లించాలని ఇప్పటికే అధికారులు వారికి నోటీసులు జారీ చేసినట్లు గృహ నిర్మాణ శాఖాధికార్లు చెబుతున్నారు.

కాంట్రాక్టర్ల జేబుల్లో మిగిలిన సొత్తు

జగనన్న కాలనీ లబ్ధిదారుల గృహ నిర్మాణాలలో పొదుపు సంఘాల మహిళలకు అదనపు ప్రోత్సాహంగా లభించిన సొమ్ములో దాదాపు రూ.1.19 కోట్లు కాంట్రాక్టర్ల వద్ద ఉండిపోయాయి. అధికారుల గణాంకాల ప్రకారం కాంట్రాక్టర్ సతీష్‌రెడ్డి వద్ద రూ.28.60 లక్షలు, మరో కాంట్రాక్టర్ లియాఖత్ ఆలీ వద్ద రూ.21.45 లక్షలు, ఎ.వెంకటేశ్వరరావు వద్ద రూ.21.70 లక్షలు, బి.నాగిరెడ్డి వద్ద రూ.6.80 లక్షలు, సుభాని ఖాన్ వద్ద రూ.12.25 లక్షలున్నాయి. మరో ముగ్గురు కాంట్రాక్టర్లు సొమ్మును తీసుకొని నిర్మాణాలే చేపట్టలేదు. వారిలో బెల్లంకొండ మోషే 8 ఇళ్లకు సంబంధించి రూ.2.80 లక్షలు, కొండ యాదవ్ 28 ఇళ్లకు రూ.10 లక్షలు, రెడ్రౌతు బాలరాజు 8 ఇళ్లకు సంబంధించి రూ.2.80 లక్షలు తీసుకున్నారు.

కాంట్రాక్టర్లపై చర్యలేవి?

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే జగనన్న కాలనీలలో అక్రమాలను వెలికి తీసి, దానికి బాధ్యులైన కాంట్రాక్టర్లు, అధికారులపై చర్యలు తీసుకుంటామని అవసరమైతే క్రిమినల్ కేసులు సైతం నమోదు చేయడానికి వెనుకాడబోమని ఇప్పటికే పలుమార్లు ప్రభుత్వం హెచ్చరించింది. మంత్రి నాదెండ్ల మనోహర్ కూడా జగనన్న కాలనీ లేఅవుట్‌ను పరిశీలించి, లబ్ధిదారులు, అధికారుల ద్వారా వివరాలను తెలుసుకున్నారు. అధికారుల లెక్కల ప్రకారం ఒక్క పొదుపు సంఘాల మహిళలకు ప్రభుత్వం చేయూతనిచ్చిన రూ.2.75 కోట్లలోనే కాంట్రాక్టర్లు రూ.1.19 కోట్లు జేబులో వేసుకుని మిన్నకున్నారు. వీరిపై అధికారులు ఇప్పటివరకు స్పందించకపోవడం, మోసగించిన కాంట్రాక్టర్లపై క్రిమినల్ కేసులు నమోదుకు ప్రభుత్వం ఆదేశించినా క్షేత్రస్థాయిలో మాత్రం చర్యలేమీ లేకపోవడంపై పలు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రభుత్వం, అధికారులు ఇప్పటికైనా స్పందించాలని, కాంట్రాక్టర్ల నుంచి సొమ్మును రికవరీ చేసి, పెండింగ్ పనులను పూర్తి చేయాలని లబ్ధిదారులు కోరుతున్నారు.

ఐక్యపోరాటాలతోనే హక్కుల సాధన

(మొదటి పేజీ తరువాయి)

ఉద్యోగులు అప్రమత్తంగా ఉండాలన్నారు.

ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా జాతీయ కోశాధికారి రాజేంద్రన్ మాట్లాడుతూ రాబోయే కాలంలో అత్యంత కీలకంగా మారనున్న పునరుత్పాదక శక్తి తయారీకి అవసరమైన నిధులను కేటాయించకపోవటం వల్ల ప్రైవేటు వారి నుండి కొనుగోలు చేయాల్సి వస్తోందని, తద్వారా కార్పొరేట్లకు ప్రజల సొమ్మును దోచి పెడుతున్నారని అన్నారు. 1,25000 మెగావాట్ల సోలార్ విద్యుత్ కోసం గుజరాత్‌లోని ఇండియా-పాకిస్తాన్ బోర్డర్ వద్ద అదానీ కంపెనీ ప్లాంట్ ఏర్పాటు చేస్తోందని, ఇక్కడ ఉత్పత్తి అయ్యే విద్యుత్ మనకు ఏమాత్రమూ ఉపయోగపడదని, పాకిస్తాన్‌కు ఉపయోగపడుతుందని అన్నారు. విద్యుత్ రంగంలో ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రైవేటీకరణ విధానాలపై వినియోగదారుల్ని చైతన్యపర్చాలన్నారు. సిపిడిసిఎల్ అధ్యక్షులు డి.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ తక్కువ సమయంలో గుంటూరులో మహాసభల నిర్వహణకు సహకరించిన అందరికీ ధన్యవాదాలు తెలిపారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు బి.లక్ష్మణరావు మాట్లాడుతూ ఉద్యోగులు, కార్మికులు ఐక్య పోరాటాలను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం నూతన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా డి.సూరిబాబు, పి.సుదర్శన్‌రెడ్డితో సహా 39 మందితో నూతన కమిటీని ఎన్నుకున్నారు. కార్యక్రమంలో కోశాధికారి ఎల్.రాజు, రాష్ట్ర ఉపాధ్యక్షులు సిహెచ్.నాగబ్రహ్మాచారి, వి.సత్యనారాయణ, పి.ప్రసాద్, శివప్రసాద్, జిల్లా అధ్యక్షులు వి.రాంప్రభాకర్, పల్నాడు కార్యదర్శి సుబ్బారెడ్డి, డివిజన్ అధ్యక్షులు జె.చెన్నకేశవులు, కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ నాయకులు జి.నాగరాజు, జి.పవన్, కె.రాంబాబు, ఇతర నాయకులు పాల్గొన్నారు.

క్యూబాకు మహాసభ సంఘీభావ నిధి...

సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిచ్.నర్సింగరావు పిలుపు మేరకు మహాసభ క్యూబా సంఘీబావ నిధి రూ.12610 అందచేసింది. అమెరికాకు కూతవేటు దూరంలో ఉండి అమెరికన్ సామ్రాజ్యవాదాన్ని ఎదిరిస్తూ ప్రజలకు మెరుగైన పాలన అందిస్తున్న క్యూబాకు అండగా నిలవటం కార్మికవర్గం బాధ్యతని నర్సింగరావు చెప్పారు. స్పందించిన మహాసభ ప్రతినిధులు నిధిని వసూలు చేసి నాయకులకు అందజేశారు.

నిలిచిన ఇసుక తవ్వకాలు

(మొదటి పేజీ తరువాయి)

60 వేల టన్నుల ఇసుక అవసరం అవుతుందని అంచనా వేశారు. వేగంగా అభివృద్ధి చెందుతున్న గుంటూరు, మంగళగిరి కార్పొరేషన్ల పరిధిలో నిర్మాణాలకు మరో 50 వేల టన్నులు, రెండు జిల్లాల పరిధిలో మిగతా ప్రాంతాలకు మరో 90 వేల టన్నుల ఇసుక అవసరం అవుతుందని అంచనా వేశారు. దాదాపు నాలుగు నెలల వరకు వర్షాలు, వరదలు సంభవిస్తే ఇసుక తవ్వకాలు సాధ్యం కాదు కనుక ముందుగానే నిల్వలు చేసుకోవాలని అధికారులు సూచించారు. గతేడాది కూడా అధికారులు పూర్తిస్థాయిలో సన్నద్ధత లేకపోవడం, వర్షాలు, వరదల ప్రభావం నాలుగు నెలలకు ఇసుక లభ్యత లేక ప్రజలు తీవ్ర ఇబ్బంది పడ్డారు.

కృష్ణానదికి ఎక్కువ కాలం వరద కొనసాగడం వల్ల ఉచిత ఇసుక విధానం పూర్తి స్థాయిలో సఫలీకృతం కాక ప్రజలలో ప్రభుత్వానికి చెడ్డపేర వచ్చింది. అందువల్ల ఈ ఏడాది ప్రభుత్వం ముందుగానే అధికారులను అప్రమత్తం చేసింది. అయినా కొన్ని రీచ్‌లలో కావాల్సినంత ఇసుక నిల్వలు ఉన్నా వాటిని సకాలంలో బయటకు తీసుకొచ్చి నిల్వ చేయడంలో అధికారులు దృష్టి సారించలేదని తెలిసింది. దాదాపు నాలుగు నెలలకు నెలకు 40 వేల టన్నుల చొప్పున రెండు జిల్లాలకు నాలుగు నెలలకు సగటున 1.50 లక్షల టన్నులు, అలాగే రాజధానికి మరో 50 వేల టన్నులు అవసరం ఉందని అధికారులు అంచనా వేశారు. అంతేగాక మంగళగిరి, గుంటూరులో అపార్టుమెంట్లు, ప్రభుత్వ భవనాలు, ఎన్‌టిఆర్ కాలనీల్లో గృహ నిర్మాణ శాఖ మంజూరు చేసిన పక్కాఇళ్ల నిర్మాణానికి ఇసుక అత్యవసరం కనక ఈ మేరకు నిల్వలు పెంచి ఎక్కడా కొరత లేకుండా చూడాలని ఉన్నతాధికారులు సూచించారు. అయితే గతంలో మాదిరిగా కొరత లేకున్నా ఉచిత ఇసుక పూర్తిస్థాయిలో అమలు కావడం లేదు. రవాణా ఖర్చులపై నియంత్రణ లేదు. అయితే గత ప్రభుత్వంలో కంటే కొంత మేరకు తక్కువ ధరకు ఇసుక దొరుకుతుంది. కానీ ప్రభుత్వ లక్ష్యం మేరకు పూర్తిస్థాయిలో ఉచితంగా ఇసుక లభించని పరిస్థితి నెలకొంది. గతంలో ట్రాక్టరు రూ.5 వేలు పలికిన ప్రాంతాల్లో రూ.3,500 నుంచి రూ.4 వేలు తీసుకుంటున్నారు. 14 టైర్ల లారీ ఇసుక గతంలో రూ.25 వేలు పలకగా ఇప్పుడు రూ.20 వేల వరకు ఉంది. ఉచిత ఇసుక అనేది మాటాల్లోనే కానీ క్షేత్రస్థాయిలో ఒక్కో ప్రాంతంల్లో ఒక్కో ధర నిర్ణయిస్తున్నారు.

బాల కార్మిక వ్యవస్థ సమాజానికి సిగ్గుచేటు

ప్రజాశక్తి - తుళ్లూరు

బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని చైల్డ్ ప్రొటెక్షన్ ప్రాజెక్ట్ కో-ఆర్డినేటర్ సిస్టర్ విద్య అన్నారు. గుడ్ షెపర్డ్ స్వచ్ఛంద సంస్థ సిస్టర్స్ చైల్డ్ ప్రొటెక్షన్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో ప్రపంచ బాల కార్మిక వ్యతిరేక దినోత్సవం సదస్సు ఎంపిడివో కార్యాలయంలో ఆదివారం జరిగింది. సిస్టర్ విద్యా మాట్లాడుతూ అక్షరాలు దిద్దాల్సిన చేతులు పనికెళ్లడం సమాజానికి సిగ్గుచేటన్నారు. బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు ప్రభుత్వం, స్వచ్ఛంద సంస్థలు చేస్తున్న కృషిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. సుపీరియర్ సిస్టర్ మెర్సీ జార్జి మాట్లాడుతూ పిల్లలు గనులు, టపాసుల తయారీ లాంటి కర్మాగారాల్లో పనులు చేస్తూ మగ్గిపోతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ఎపిఎం కె.చిన్న వీరయ్య మాట్లాడుతూ బాల కార్మిక వ్యవస్థ సామాజిక సమస్యని అన్నారు. ఫిరంగిపురం ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఒ ఎం.అనూరాధ మాట్లాడుతూ స్వచ్ఛంద సంస్థల సహకారంతో బడిబయట పిల్లలను గుర్తించి బడిలో చేర్పిస్తామని చెప్పారు. ఎ.పోతురాజు, ఎన్.నాగమణి, బి.విజయలక్ష్మీ, జె.ఇజ్రాయేలు, గిరిజ, శ్రీలత, మున్నీ పాల్గొన్నారు.

జూదరులను అదుపులోకి తీసుకున్న పోలీసులు

జూదరులు అరెస్టు

ప్రజాశక్తి - తుళ్లూరు

కోడి పందేలు నిర్వహిస్తున్న నలుగురు వ్యక్తులను పోలీసులు ఆదివారం అరెస్ట్ చేశారు. మండల పరిధిలోని నెక్కల్లులో కోడి పందేలు నిర్వహిస్తున్నారన్న సమాచారంతో పోలీసులు దాడి చేసి రూ 15,780లను చనిపోయిన కోడిపుంజును స్వాధీనం చేసుకున్నారు.

ద్విచక్ర వాహనం ఢీకొని కూలీకి గాయాలు

ప్రజాశక్తి - మాచర్ల

మాచర్ల పట్టణంలోని నెహ్రూనగర్ ప్రాంతానికి చెందిన షేక్ నాసర్ వలి కందిపప్పు మిల్లులో పని ముగించుకుని ఇంటికి వెళ్తున్న సమయంలో శనివారం రాత్రి గుంటూరు రోడ్డులోని చెన్నకేశవ కాలనీ సమీపంలో మాచర్ల నుండి మంచి కల్లుకు బైకుపై వెళ్తున్న పాత శ్రీను అతివేగంగా బైక్ నడపడం తో అదుపుతప్పి నాసర్ వలిని ఢీకొట్టింది. దాంతో నాసర్‌వలి ఎడమకాలు విరిగిపోయింది. విషయం తెలుసుకున్న బంధువులు నాసర్ వలిని మాచర్ల ప్రభుత్వాసుపత్రిలో చేర్చారు. వైద్యులు ప్రథమ చికిత్స చేసి నరసరావు పేటకు రిఫర్ చేశారు. ఇదిలా ఉంటే క్షతగాత్రుడికి ఆధార్ కార్డు, రేషన్ కార్డు చాలా కాలం కిందట పోయినవి. వాటికి సంబంధించి ఎటువంటి ఆధారాలు కూడా లేవు. కుటుంబ సభ్యులు మాచర్ల ప్రభుత్వ వైద్యశాలలో పనిచేసే వైద్య మిత్ర మిద్దె పోగు ప్రసాద్ నెంబర్ సేకరించి విషయం తెలియజేశారు. ఆయన రాత్రి 11:30 సమయంలో కూడా ప్రత్యేక శ్రద్ధ తీసుకొని, ఆసుపత్రికి వచ్చి క్షతగాత్రుని కుమారుడి ఆధార్ నెంబర్‌తో డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ వెబ్‌సైట్‌లో వెతికి క్షతగాత్రుని ఆధార్ నెంబర్, రేషన్ కార్డు నెంబరును తీసి అప్పటికప్పుడు రిజిస్ట్రేషన్ చేసి క్షతగాత్రున్ని నరసరావుపేట పంపారు. ఆ సమయంలో వైద్య మిత్ర ప్రసాద్ చొరవ చూపకపోతే క్షతగాత్రుడికి డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవలో ఆరోగ్య సేవలు వర్తించేవి కావు. అర్ధరాత్రి సమయంలో వైద్య మిత్ర అందించిన సేవలకు క్షతగాత్రుని కుటుంబ సభ్యులు ప్రసాదును అభినందించారు.

ప్రమాదంలో గాయపడిన నాసర్‌వలి

నేడు గాంధీ పార్కులో మెగా యోగా

ప్రజాశక్తి-గుంటూరు

అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం ఉదయం 6 గంటలకు గాంధీ పార్క్‌లో నిర్వహించనున్న మెగా యోగా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిఎంసి డిప్యూటీ కమిషనర్లు కోరారు. ఈ మేరకు ఏర్పాట్లను ఇంజినీరింగ్ అధికారులతో కలిసి ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నగరంలోని విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, యోగా శిక్షకులు, అభ్యాసకులు, సీనియర్ సిటిజన్లు, స్టేక్ హోల్డర్స్ ఈ కార్యక్రమానికి హాజరగుతారని, దానికి తగిన విధంగా గాంధీ పార్క్ వద్ద ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. యోగా జరిగే ప్రాంతంలో ప్రత్యేక పారిశుధ్య పనులు చేపట్టాలని, మైక్ సిస్టం, గ్రీన్ మ్యాట్, తాగునీరు వంటి సదుపాయాలూ ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమంలో డిప్యూటి కమిషనర్లు డి. శ్రీనివాసరావు, సి.హెచ్ శ్రీనివాసరావు, టి.వెంకటకృష్ణయ్య, ఈఈ సుందరరామిరెడ్డి, డిఇఇ హనీఫ్, ప్రజారోగ్యాధికారులు పాల్గొన్నారు.

మెగా వైద్యశిబిరానికి విశేష స్పందన

మందులు పంపిణీ చేస్తున్న నేతలు

ప్రజాశక్తి - కారంపూడి

పల్నాడు ప్రజల ఆరోగ్య సంరక్షణ కోసం కూటమి ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తోందని నరసరావుపేట పార్లమెంట్ సభ్యులు లావు. శ్రీకష్ణదేవరాయలు అన్నారు. ఆదివారం కారంపూడి పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పిడుగురాళ్ల ఉన్నం హాస్పిటల్, ఆర్కా హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెగా హెల్త్ క్యాంప్‌ను ఎంపీ , మాచర్ల శాసనసభ్యులు జూలకంటి. బ్రహ్మానందరెడ్డి ప్రారంభించారు. అనంతరం సభలో ఎంపీ మాట్లాడుతూ వెనుకబడిన పల్నాడు ప్రాంతంలో వైద్య సేవలకు నోచుకొని పేద ప్రజలకు ఉచితంగా వైద్య సేవలు అందించాలని ముందుకు వచ్చిన నిర్వాహకులను అభినందిం చారు. రాబోయే రోజుల్లో పల్నాడు జిల్లాలోని ప్రతి మండల కేంద్రంలో ఇలాంటి మెడికల్ క్యాంప్‌లు ఏర్పాటు చేసి పేదప్రజలకు అండగా నిలుస్తామని ఆయన అన్నారు. జూలకంటి బ్రహ్మానందరెడ్డి మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత తోనే ప్రజలకు అనారోగ్య సమస్యలు దూరం అవుతాయి అని అన్నారు. మనిషి శరీరంలో ప్రతి అవయవం ముఖ్యమే అని ఏ అవయవం పని చేయకపోయినా మనిషి ప్రాణానికే ప్రమాదం అన్నారు. నియోజకవర్గంలో అభివృద్ధి, సంక్షేమంతో పాటు ప్రజల ఆరోగ్య భద్రతకు కూడా ప్రాధాన్యత ఇవ్వాలనేదే తన లక్ష్యం అని ఆయన అన్నారు. ఈ క్యాంపుకు ఆర్గనైజర్‌గా వ్యవహ రించిన ఉన్నం హాస్పిటల్ అధినేత ఉన్నం. నాగమల్లి ఖార్జున రావు మాట్లాడుతూ కారంపూడి ప్రజలు ఇచ్చిన స్ఫూర్తితో మున్ముందు మరిన్ని హెల్త్ క్యాంప్‌లు ఏర్పాటు చేసి ప్రజలకు ఉచితంగా వైద్య సేవలు అందిస్తామని అన్నారు. ఈ రోజు క్యాంప్ లో 1236 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశామని ఆయన తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ నేతలు పంగులూరి. అంజయ్య, పంగులూరి. పుల్లయ్య, గోళ్ల సురేష్ యాదవ్, ఉన్నం లక్ష్మీనారాయణ, బొల్నెడి శ్రీనివాస రావు, చప్పిడి రాము, మునుగోటి సత్యం, గాడిపర్తి రమాదేవి, బొమ్మిన శేషగిరి, సరస్వతి బాలూ నాయక్, కటికల బాలకృష్ణ, తండా మస్తాన్ జానీ, ఏచూరి శంకర్,లింగా రమేష్,జానకి రామయ్య, జనసేన నేతలు రామాంజనేయులు, కృష్ణబాబు డాక్టర్లు ఉన్నం దీపిక,రాజు నాయుడు,హేమంత్ పాల్గొన్నారు.

రియల్ ఎస్టేట్ ఏజెంట్లను ఆదుకోండి

సంఘ అధ్యక్షులు గుర్రం వెంకటేశ్వర్లు

రియల్ ఎస్టేట్ సంఘంలోని సభ్యులు

ప్రజాశక్తి - వినుకొండ

ప్రభుత్వానికి ఆదాయం సమకూర్చే రియల్ ఎస్టేట్ ఏజెంట్లని ఆదుకోవాలని యూనియన్ సంఘ అధ్యక్షులు గుర్రం వెంకటేశ్వర్లు అన్నారు. ఆదివారం పట్టణంలోని ఓ ఫంక్షన్ హాలులో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ వినుకొండ పట్టణంలో రియల్ ఎస్టేట్ వ్యాపారం పూర్తిగా మందకొడిగా సాగుతుండడంతో ఏజంట్లు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి వారికి సహకరిం చాలని కోరారు. వినుకొండ రియల్ ఎస్టేట్ ఏజెంట్స్ యూనియన్ 300 మందితో ఏర్పాటు చేశామన్నారు. సంఘ వ్యవస్థాపకులు ప్రధాన కార్యదర్శి షేక్ బాజీద్ మాట్లాడుతూ రియల్ ఎస్టేట్ మిత్రులు ఒకరికొకరు సహాయ పడుతూ సంఘాన్ని మరింత బలపరచా లని కోరారు. ఆ సంఘ న్యాయ సలహాదారులు నమ్ముల రాంబాబు యాదవ్ మాట్లా డుతూ సమిష్టి కృషితోనే ఏదైనా సాధ్యపడుతుందన్నారు. వినుకొండ పట్టణ అభివృద్ధి కొరకు తమ వంతు సహకారం పాలకులకు, అధికారులకు ఏజెంట్లు సహకరిస్తూ యూనియన్ అభివృద్ధి కోసం నిరంతరం శ్రమించాలని చెప్పారు. అనంతరం సభను ఉద్దేశించి పలువురు ఏజెంట్ మిత్రులు మాట్లా డారు. కార్యక్రమంలో సంఘ ట్రెజరర్ రాఘవయ్య, నర్సారెడ్డి, అన్న రామంజి, మస్తాన్ వలి, నాగిరెడ్డి, సుభాని, కంచికచర్ల రమేష్, వలీవుల్లా, మునయ్య, గర్రె నరసిం హా రావు, ఖాదర్‌వలీ, నరసింహారావు, కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

మహారాజశ్రీ డిప్యూటీ రిజిస్ట్రారు ఆఫ్ చిట్స్/ఆర్బిట్రేటర్ ఏలూరు, ఏలూరు జిల్లా

A.A.C.F.No. 02 of 2024

బిట్వీన్:
మార్గదర్శి చిట్‌ఫండ్ ప్రైవేట్ లిమిటెడ్ భీమవరం,
Rep.by its ఫోర్‌మెన్/బ్రాంచ్ మేనేజర్
శ్రీ ఎ. మాధవరావు ...డిస్ప్యూటెంట్
అండ్
మంజుల విజయకుమార్
అండ్ 6 ఇతరులు ...అపోనెంట్స్

అపోనెంట్ నెం.4 : Rayala Nageswara Rao, S/o. R. Venkata Ratnam, Mirchi Commission Business, Shed No. D4-540, Mirch Yard, Guntur, Guntur Dist.
R/A: D.No. 26-47-310/63/2, SLR Nagar, Back Side of Reddy College, Nallakunta, Guntur Dist.

అపోనెంట్ నెం.5 : Rayala Baji Babu, S/o. R. Venkata Ratnam, Mirchi Commission Business, Shed No. C5-442, Mirch Yard, Guntur, Guntur Dist.

అపోనెంట్ నెం.6 : Rayala Naga Raju, S/o. R. Venkata Ratnam, M/s. Prasanthi Chill Treders, D.No. 24-2-36, Patnam Bazar, opp. Yedugondala Sandhu, Guntur, Guntur Dist.
R/A: Flat No. 501, Lakshmi Nivas Apartments, 8th Lion, Syamala Nagar, Guntur, Guntur Dist.

అపోనెంట్ నెం.7 : Vempati Naga Reddy, S/o. Hussain Reddy, Prop: VNR Exports, B/s Tirupatamma Temple, Near Mirchi Yard, Kamakshi Nagar, Guntur, Guntur Dist.
R/A: D.No. 26-38-85, GMC No.95, opp: Old Mirchi Yard Gate, 20th Line, At Agraharam, Guntur, Guntur Dist.

పై నెంబరు దావాలో అపోనెంట్ నెం.4 to 7 అను వారందరికి ఎన్ని పర్యాయములు నోటీసులు పంపించినను తీసుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీ డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్/ఆర్బిట్రేటర్ వారు మీ హాజరు నిమిత్తం **ది. 24-06-2025 వ తేదీకి** వాయిదా వేసినారు. కావున ఆ రోజు **ఉదయం గం.10:30 ని॥లకు** శ్రీ డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్/ఆర్బిట్రేటర్ వారి ఎదుట స్వయంగా గాని, లాయరు గారి ద్వారా గాని హాజరై తగు ఆక్షేపణలు ఉన్నచో తెలుపుకోవలెను. లేనిచో సదరు దావా గ్రంధము మీ పరోక్షముగా తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

వాయిదా తేది: 24-06-2025

(శ్రీ డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్/ఆర్బిట్రేటరు వారి ఉత్తర్వుల ప్రకారము)

మార్గదర్శి చిట్‌ఫండ్ ప్రైవేట్ లిమిటెడ్, భీమవరం
ఫోర్‌మెన్, భీమవరం, ప॥గో॥జిల్లా.

అక్రమంగా తరలుతున్న రేషన్ బియ్యం పట్టివేత

ప్రజాశక్తి - చేబ్రోలు

పట్టుబడిన బియ్యం

చేబ్రోలు మండలం పాతరెడ్డిపాలెం గ్రామంలోని నరాల శెట్టిపాలెంలో ఓ ఇంటిలో అక్రమంగా రేషన్ బియ్యం నిల్వ ఉంచినట్టు అందిన సమాచారం మేరకు ఆదివారం గుంటూరు ప్రత్యేక పోలీసు బృందం రేషన్ బియ్యం నిల్వ ఉన్న తనిఖీ ఏరియాలో చేశారు. ఈ దాడిలో 30బస్తాలు ఉచిత పంపిణీ రేషన్ బియ్యం కామాదుల వాసు ఇంటి దగ్గర రోడ్డుపై ఆటోలో లోడ్ చేస్తుండగా పోలీసులు పట్టుకున్నారు. దాదాపు 15 క్వింటాళ్లు పట్టుబడింది. ఈ బియ్యాన్ని చేబ్రోలు పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నిల్వ ఉంచిన వారు ఎవరు? ఎక్కడ నుంచి వచ్చాయి. అనే కోణంలో చేబ్రోలు పోలీసులు విచా రిస్తున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

ప్రమాదంలో మృతి చెందిన సైదులు

వాహనం ఢీకొని ఒకరు మృతి

ప్రజాశక్తి - నకరికల్లు

గుర్తు తెలియని వాహనం ఢీకొని ఒక వ్యక్తి మృతి చెందిన సంఘటన ఆదివారం చోటుచేసుకుంది. ఎస్సై సురేష్ తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన కండ్లకుంట. సైదులు (30) తెల్లవారుజామున నకరికల్లులోని అద్దంకి, నార్కెట్ పల్లి రాష్ట్ర రహదారిలోని రోడ్డు మార్జిన్లో నడుచుకుంటూ వస్తుండగా నరసరావుపేట నుండి పిడుగురాళ్ల వెళ్లే గుర్తు తెలియని వాహనం ఢీకొట్టడంతో తీవ్ర గాయాలయ్యాయి. 108లో నరస రావు పేట ఏరియా వైద్యశాలకు తరలించారు. మెరుగున వైద్య కోసం గుంటూరు జిజిహెచ్‌కు తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందినట్లు తెలిపారు. మృతుని భార్య మాణిక్యం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై సురేష్ తెలిపారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతి

ప్రజాశతక్తి - తెనాలి

విజయవాడ తెనాలి రైలు మార్గంలో కొలకలూరు రైల్వేస్టేషన్ సమీపంలో గుర్తు తెలియని పురుష మృతదేహాన్ని రైల్వే పోలీసులు కను గొన్నారు. మృతుని వయస్సు 35 నుంచి 40 సంవ త్సరాల మధ్య ఉంటుందనీ, ఆనవాళ్లు గుర్తించేందుకు వీలు లేకుండా మృతదేహం ఛిద్రమైందని తెలిపారు. సమాచారం తెలిసినవారు తెనాలి జిఆర్‌పి పోలీసులను సంప్రదించాలని ఎస్సై వెంకటాద్రి తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు.

22న పూర్వ విప్లవ విద్యార్థి వేదిక సదస్సు

ప్రజాశక్తి-గుంటూరు

స్థానిక ఎన్‌జిఒ కళ్యాణ మండపంలో ఈనెల 22వ తేదీన పూర్వ విప్లవ విద్యార్థి వేదిక ఆధ్వర్యంలో ప్రజా సదస్సు నిర్వహిస్తున్నట్లు వేదిక నాయకులు నవజ్యోతి, భరద్వాజ తెలిపారు. ఆదివారం స్థానిక బ్రాడీపేట గోల్డెన్ పార్క్ హోటల్‌లో ప్రజా సదస్సు పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా భరద్వాజ మాట్లాడుతూ ప్రభుత్వం మావోయిస్టుల మధ్య శాంతి చర్చలు జరగాలని పౌర సమాజం నుండి ఆకాంక్ష బలంగా వ్యక్తమవుతున్నా ప్రభుత్వం పట్టించుకోకుండా మావోయిస్టులను చంపేయడమే తమ లక్ష్యమని స్పష్టంగా మాట్లాడుతోందని విమర్శించారు. ఆదివాసి, గిరిజన ప్రజల మీద జరుపుతున్న యుద్ధం గురించి మావోయిస్టు పార్టీ నాయకులను హత్య చేస్తున్న కేంద్ర ప్రభుత్వ వైఖరిని ఎండ కట్టేందుకు సదస్సు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. సామాజిక స్పృహ కలిగిన ప్రతి ఒక్కరూ సదస్సులో పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో దేశభక్త ప్రజాతంత్ర ఉద్యమనాయకులు వై.వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

రెంటపాళ్ళ గ్రామంలో పర్యటించిన మాజీ మంత్రులు, నాయకులు

18న రెంటపాళ్లకు వైఎస్ జగన్ రాక

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

అంబేద్కర్ రాజ్యాంగాన్ని తుంగలో తొక్కి కూటమి ప్రభుత్వం రెడ్‌బుక్ రాజ్యాంగాన్ని అమలు చేస్తుందని మాజీ మంత్రి వైసిపి నాయకురాలు విడుదల రజిని విమర్శించారు. వైసిపి అధినేత జగన్మోహన్ రెడ్డి ఈనెల 18న సత్తెనపల్లి మండలం రెంటపాళ్ళ రానున్న నేపథ్యంలో వైసిపి నాయకులు ఆదివారం గ్రామాల్లో పర్యటించారు. జగన్మోహన్ రెడ్డి పర్యటన ఏర్పాట్లను పరిశీలించారు. వైసిపి కోఆర్డినేటర్ తలశిల రఘురాం, ఎమ్మెల్సీ లేళ్ళ అప్పి రెడ్డి,మాజీ మంత్రి పేర్నినాని, మాజీ ఎమ్మెల్యేలు గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, కాసుమహేష్‌రెడ్డి, సత్తెనపల్లి నియోజకవర్గ ఇంచార్జిసుధీర్ భార్గవ్‌రెడ్డి గ్రామంలో పర్యటించారు.

నీట్‌లో నిత్యశ్రీ 4500వ ర్యాంకు

ప్రజాశక్తి - మాచర్ల

వైద్య విద్యా కోర్సుల్లో ప్రవేశాల కోసం దేశవ్యాప్తంగా నిర్వహించిన నీట్(నేషనల్ ఎలిజిబిలిటి కమ్ ఎన్‌ట్రాన్స్ టెస్టు యూజి-2025) ఫలితాల్లో మాచర్ల మండలం రాయవరం గ్రామానికి చెందిన ఆర్ఎంపీ డాక్టర్ చిలంకూరి శ్రీనివారెడ్డి కుమార్తె నిత్యశ్రీ 4500 ర్యాంకు సాధించింది. నిత్యశ్రీ మంచి ప్రతిభ కనపరిచి 574 మార్కులు సాధించింది. ఆల్‌ఇండియా స్థాయిలో 4,500, ఈడబ్ల్యూఎస్(ఎకానమికల్లీ వీకర్ సెక్షన్)లో 401 ర్యాంకు సాధించింది.

సమావేశంలో మాట్లాడుతున్న హనుమంతరెడ్డి

9న సమ్మెను జయప్రదం చేయండి

ప్రజాశక్తి - వినుకొండ

జులై 9న జరిగే కార్మిక సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు పల్నాడు జిల్లా అధ్యక్షులు కే హనుమంతరెడ్డి కోరారు. పట్టణంలోని పుతుంబక భవన్లో ఆదివారం ఎం.తిరుమల లక్ష్మి అధ్యక్షతన సమావేశం జరిగింది. కార్మిక సమస్యల పరిష్కారానికి జరిగే సమ్మెలో ప్రతి కార్మికుడు పాల్గొనాలని పిలుపునిచ్చారు. అనంతరం నూతన కమిటీ ఎన్నిక జరిగింది. సిఐటియు వినుకొండ మండల కన్వీనర్‌గా అంగలకుదురు ఆంజ నేయులు, కో- కన్వీనర్‌గా ఎం.తిరుమల లక్ష్మి, సభ్యులు వెంక టప్పయ్య, రంజాన్ బి.రామకృష్ణ, కృష్ణమూర్తి ఇతరులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సమావేశానికి వినుకొండ మండలం కోశాధికారి మండలం ఒంకూరి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

23న మెగా జాబ్‌మేళా

ప్రజాశక్తి - మాచర్ల రూరల్

శాంతిబాయి

గ్లోరియా ఆఫ్ ఆసియా అవార్డు పొంది, ఐఎస్ఓ సర్టిఫైడ్ సంస్థ అయిన వరల్డ్ వెల్ బీయింగ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిరుద్యోగుల కొరకు ఈనెల 23వ తేదీన మాచర్ల పట్టణంలోని ఎస్ కే బి ఆర్ ప్రభుత్వ జూనియర్ కాలేజీలో మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ సాంబేలు శాంతిబాయి తెలియ జేశారు. ఆదివారం ఆమె మాట్లాడుతూ టెన్త్, ఇంటర్, డిగ్రీ, బి.టెక్, పీజీ చదివిన వారు అర్హులని, ఈ జాబ్ మేళాలో ప్రతి ష్టాత్మకమైన టెక్ మహేంద్ర , జీఎంఆర్ ఎయిర్ పోర్ట్, కోటక్, ఎస్బిఐ లైఫ్ ఇన్సూరెన్స్, మెట్రో, పేటీఎం, జస్ట్ డయల్, బ్లింక్ ఇట్, కాప్ఫోన్, అక్షర ఎంటర్ప్రైజెస్, షైనీడార్ ఎలక్ట్రానిక్స్ మొన్నగు ప్రతిష్టాత్మకమైన కంపెనీలు పాల్గొని ఉద్యోగ అవకాశాలు కల్పిస్తాయని చెప్పారు. 9885398475, 8142656530 ఫోన్ నెంబర్లు సంప్రదించి పేర్లు ఎన్రోల్ చేసుకోవాలని సూచించారు.

ఫీజుల రూపంలో దోపిడీ

పట్టించుకోని అధికారులు

ప్రజాశక్తి-చిలకలూరిపేట

ప్రైవేట్ స్కూలు ఫీజు వసూళ్లల్లో ఎక్కడ నిబంధనలు పాటించటం కానీ, చట్టం ప్రకారం వసూలు చేయటం కానీ లేదని విద్యార్థులు తల్లిదండ్రులు అంటున్నారు. విద్యా హక్కు చట్టం, ఆర్టీఈ చట్టం వంటివి ఉన్నా కార్పొరేట్, ప్రైవేట్ విద్యా సంస్థలు నిబంధనలకు విరుద్ధంగా ఫీజులు వసూలు చేస్తున్నాయని తెలిపారు. జీవో నెంబర్ 53, 54 నిబంధనలను ప్రైవేట్ స్కూల్స్ ఉల్లంఘిస్తూ విచ్చల విడిగా ఫీజులు వసూళ్లతో విద్యను పూర్తిగా వ్యాపారంగా మార్చేశాయన్నారు. చిలకలూరి పేటలో 55 పైగా ప్రైవేటు స్కూళ్లు, 22 వేల మంది విద్యార్థులు ఉన్నాయన్నారు. చాలా స్కూళ్లల్లో క్రీడ మైదానాలు, కనీస సౌకర్యాలు, లైబ్రరీలు లేవు. గ్రామీణ, మున్సిపల్ ప్రాంతాలలో ఒకటి నుంచి 10వ తరగతి వరకు ఫీజులు రూ.10 నుంచి 18 వేల లోపు వసూలు చేయాల్సి ఉంది. ఇంటర్మీడియట్ కళాశాలలో ఎంపీసీ, బైపీసీ, గ్రూపులకు రూ.15, రూ.20వేలను, ఇతర గ్రూపులకు రూ.12, రూ.18వేలులోపు వసూలు చేయాలి. హాస్టళ్లకు రూ.18 నుంచి రూ.24వేలను మాత్రమే ఫీజుగా తీసుకోవాలి. అయితే కార్పొరేట్ స్కూల్లో ఒకటవ తరగతి నుంచే అనేక రకాల పేర్లతో రూ.50నుంచి లక్ష (హాస్టల్ ఫీజుతో కలుపుకుని) దాకా వసూలు చేస్తున్నారు. ప్రైవేట్ స్కూళ్లలో పదవ తరగతికి రూ. 50 వేలుకు పైగా ఇంటర్మీడియట్ ఐఐటి, జేఈఈ, నిట్ కోర్సుల పేరుతో కిస్తీలు రూపంలో లక్షల వసూలు చేస్తున్నారు. పాఠశాల విద్యా నియంత్రణ, పర్యవేక్షణ కమిషన్ చైర్మన్ జస్టిస్ ఆర్.కాంతారావు ఫీజులపై కఠినచర్యలు తీసుకుంటామని నిబంధనలు పాటించని సంస్థలకు అనుమతులు రద్దు చేస్తామని హెచ్చరించినా ఫలితం లేదు. కొన్ని స్కూళ్లలో ఫిజికల్ డైరెక్టర్లు లేకపోవడం కోసం మెరుపు. విశాలమైన తరగతి గదులు, క్రీడా మైదానాలు, అగ్నిమాపక వ్యవస్థ, పిల్లలను బట్టి సరైన మరుగు దొడ్లు, తాగునీటి సౌకర్యాలను కల్పిం చాలి. గ్రామీణ, పట్టణ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను బట్టి 800 నుంచి 2,220 చదరపు మీటర్ల క్రీడా మైదానం ఉండాలనే నిబంధనలున్నాయి. అయితే మండలంలో చాలా స్కూళ్లలో ఇరుకు గదులు, కొన్నిచోట్ల అపార్టు మెంట్లలో తరగతులు నడిపిస్తూ క్రీడా మైదానాలు లేకుండా విద్యార్థుల ఆరోగ్యం, శారీరక వికాసాన్ని పట్టించుకోవడం లేదు. ఆర్టీఈ చట్టంలో ప్రైవేటు స్కూళ్లలో 25 శాతం ఉచిత ప్రవేశం ఒకటో తరగతిలో మాత్రమే కల్పించబడింది. రెండు నుంచి పదో తరగతి వరకు ప్రవేశాలు లేవు. ఎవరైనా ఈ చట్టాన్ని ఉల్లంఘించి మూడో తరగతిలోగాని ఆపై తరగతిలోగాని ప్రవేశం పొందటానికి వీలులేదు. ఈ నిబంధన వల్ల చట్టం నీరుగారి పోయింది. చట్ట సవరణ చేసి అన్ని తరగతుల్లో ప్రవేశాలు కల్పించాలని విద్యార్థి సంఘాలు కోరుతున్నాయి.

ఒలంపియాడ్, ఐఐటీ పేర్లతో దోపిడీ

జీవో నిబంధనల ప్రకారం ఒలంపియాడ్, ఈ-టెక్నో, ఐ ఐటీ, జెఈఈ వంటి పేర్లతో తరగతులు నిర్వహించడం నిషేధం. ఈ పేర్లతో వేలల్లో ఫీజులు వసూలు చేస్తున్న స్కూళ్లపై జిల్లా అధికారులు, విద్యాశాఖ చర్యలుతీసుకోవడం లేదు. ఈనిబంధనల ఉల్లంఘనను బహిరంగ బోర్డులతో స్కూళ్లు ప్రదర్శిస్తున్నా, అధికారుల నిర్లక్ష్యం వహిస్తున్నారు. విద్యాశాఖ అధికారులు, జిల్లా యంత్రాంగం తక్షణ చర్యలు తీసుకోకపోతే, విద్యార్థుల తల్లిదండ్రులు మరింత దోపిడీకి గురయ్యే ప్రమాదం ఉంది.

ప్రగడ రాజమోహన్‌రావుకు ఘన నివాళి

ప్రజాశక్తి-చిలకలూరిపేట

ప్రగడ రాజమోహన్రావు ఘన నివాళులర్పిస్తున్న ఆహ్వానితులు

కళానిలయం సంస్థ అంటేనే చిలకలూరి పేట అని గుర్తుకు వస్తుందని చిలకలూరిపేట అంటే కళలకు నిలయమని కళా నిలయం వ్యవస్థాపకులు ప్రగడ రాజమోహన్రావు ప్రథమ వర్ధంతి సందర్భంగా వక్తలన్నారు. స్థానిక శ్రీ కుసుమ హరనాథ మందిరంలో ఆదివారం చిలకలూరిపేట పట్టణ పరిసర ప్రాంత కళా సంస్థలు ప్రజా నాట్యమండలి, జనవిజ్ఞాన వేదిక చిలకలూరిపేటశాఖలు, గాయకుల, కళారంగ సంస్థల ఆధ్వర్యంలో సలీం, ఏ.వి. శివయ్య అధ్యక్షతన రాజమోహన్‌రావు ప్రథమ వర్ధంతి నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి హాజరైన ప్రముఖులు, కళాకారులు పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు. అనం తరం వక్తలు మాట్లాడుతూ 41 సంవత్సరాల కిందట కళానిలయాన్ని స్థాపించి ఉభయ తెలుగు రాష్ట్రాల లోనూ దేశ, విదేశాలలోనే కాకుండా దశ దిశల వ్యాప్తి చేయటంలో ఆయన పట్టుదల, కృషి అభినందనీయం, ఆదర్శనీయమన్నారు. జానపద కళానత్యాలను ఎంతో మందికి నేర్పించి గొప్పకళాకారులుగా, నాట్య కళాకారులుగా తీర్చి దిద్దిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. 37 మంది కళాకారులకు ఒకేసారిపింఛన్లు ఇప్పించిన ఘనత ఈయనకే దక్కుతుందన్నారు. చిలకలూరిపేటలో ప్రగడ రాజమోహన్రావు కళా ప్రాంగణం అనే పేరుపెట్టే విధంగ భవిష్యత్తులో చర్యలు తీసుకోవాలన్నారు. పట్టణ ప్రముఖ ఆర్యవైశ్య నాయకులు చేవూరి ష్ణమూర్తి మాట్లాడుతూ చిలకలూరిపేట ఖ్యాతిని దేశ విదేశాలకు వ్యాప్తి చెందేటట్లు చేసి, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొంది, జాతీయస్థాయిలో గర్వించదగ్గ ప్రగడ రాజమోహనరావు మృతి కనీసం ప్రచారం మాధ్యమాలు ప్రచారం చేయకపోవడం బాధాకర మన్నారు. అంతటి మహానుభావుడిని స్మరించుకునే అవకాశం కళాకారులు కళాభిమానులు కోల్పోయారన్నారని ఉప్పల భాస్కర రావు అన్నారు.రచయిత కళాకారులు పాత్రికేయులు జబ్బార్ మాట్లాడుతూ కళాకారులకు అంతగా గుర్తింపు లేదని పద్మశ్రీ, పద్మభూషణ్ లాంటి అవార్డులకు అర్హత పొందిన వ్యక్తి మోహన్‌రావు అన్నారు. కార్యక్రమంలో పౌరాణిక రంగస్థల నటులు, గాయకులు సింగరకొండ చౌదరి, సిఐటియు మండల కార్యదర్శి పేరుబోయిన వెంకటేశ్వర్లు, పివి సుబ్బారావు, పి.రామారావు, పోలయ్య, జమాల్‌బాష, అవ్వారు బసవయ్య, డాక్టర్ రంగారావు, కళాభిమానులు కళాకారులు, న టులు,కళాపోషకులు పట్టణ ప్రముఖులు, అభిమానులు పాల్గొన్నారు. చివరిగా కళాకారులు సంతాప సూచికగా గాయాలు పాడారు.

పనుల అనంతరం రోడ్డు..

పొలాల రోడ్లకు మహర్దశ

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

నరసరావుపేట పార్లమెంట్ సభ్యులు, టిడిపి పార్లమెంటరీ పార్టీనేత, ఎఫ్‌సిఐ ఆంధ్రప్రదేశ్ చైర్మన్ లావు శ్రీకృష్ణ దేవరాయలు చొరవ టిడిపి నాయకులు రైతులు సహకారంతో పల్నాడులోని గ్రామాల నుండి పొలాలకు వెళ్లే డొంక రోడ్లు పనులు జోరుగా సాగుతున్నాయి. దుర్గి మండలం అడిగొప్పల గ్రామంలో 6.5 కిలోమీటర్ల మేర రోడ్లు, డొంకలకు మరమ్మతులు చేపట్టడంతో పొలాలకు వెళ్లేందుకు మార్గం సుగమనం అయిందన్నారు.

వినుకొండ పరిశీలకునిగా గంగాధర్

ప్రజాశక్తి - పెదకూరపాడు

మద్దిరాల గంగాధర్

వినుకొండ నియోజకవర్గం తెలుగుదేశంపార్టీ సంస్థాగత ఎన్నికల పరిశీలకునిగా నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్, తెదేపా బీసీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెదకూరపాడు మండలంలోని గారపాడు గ్రామానికి చెందిన మద్దిరాల గంగాధర్‌ను తెలుగుదేశం పార్టీ అధిష్టానం నియమించింది. మద్దిరాల గంగాధర్ మాట్లాడుతూ పార్టీ సిద్ధాంతాలకి అనుగుణంగా, భావితరాల భవిష్యత్తుకి అనుగుణంగా తెలుగుదేశం పార్టీ కోసం పని చేసేటువంటి ప్రజలకే సేవ చేయాలన్న సేవా దృక్పథం కలిగిన వారిని నియమిస్తా రని అన్నారు. తెలుగుదేశం పార్టీ బలోపేతం కోసం కులాలు, మతాలకతీతంగా పని చేసే వారిని, నాయకత్వ లక్షణాలు కలిగిన వారిని నియమిస్తారని తెలిపారు. ప్రభుత్వానికి ప్రజలకి మధ్య వారిధిగా ఉండి ప్రజల సమస్యల్ని పరిష్కరించ గలిగిన వారిని తెలుగుదేశం పార్టీ సంస్థాగత ఎన్నికల నియమావళి ప్రకారం నియమించటానికి కృషి చేస్తానని గంగాధర్ అన్నారు.

పోలీసులమంటూ బెదిరింపు

ప్రజాశక్తి - పెదకూరపాడు

వెలగల నాగరాజు ట్రాక్టర్ డ్రైవర్ గా పనిచేస్తున్నారు. ఈనెల 14వ తేదీన రాత్రి సుమారు 8:30 గంటల సమయంలో పెదకూరపాడు రైల్వే గేట్ దగ్గర ట్రాక్టర్‌తో ఆగి ఉన్న సమయంలో ఇద్దరు వ్యక్తులు వచ్చి తాము పోలీసులమని చెప్పి లైసెన్సు చూపించమన్నారు. లేదంటే రూ. 3వేలు ఇవ్వమని బెదిరించారు. నాగరాజు గట్టిగా అరవడంతో చుట్టుపక్కల వారు అక్కడికి చేరుకోగా వారిద్దరు పారిపోయారు.అనంతరం విచారించగా వారు పెద్దమక్కిన గ్రామానికి చెందిన కంచర్ల పున్నయ్య, తుళ్లూరు గ్రామానికి చెరుకూరి వరప్రసాద్‌గా గుర్తించామన్నారు. ఈ విషయంపై నాగరాజు పెదకూరపాడు పోలీస్టేషన్‌లో ఫిర్యాదు చేయడంలో ఎస్ కేసు రిజిస్టర్ చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కాల్వల్లో గుర్రపుడెక్క తొలగింపు, పూడికతీత

ఏడు మంగళం వాగులో గుర్రపు డెక్కను తొలగిస్తున్న ఉపాధి కూలీలు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

రొంపిచర్ల మండలం విప్పర్ల గ్రామ సమీపంలో ఏడు మంగళం వాగులో గుర్రపు డెక్క మొలిచి వాగుపై పచ్చదనం పరిచినట్లు కనిపిస్తుంది. వాగులో పెరిగిన గుర్రపు డెక్క పచ్చని ఆకులు, పూలు చూపరులను ఆకట్టుకుంటున్నాయి. నరసరావుపేట నుండి మునమాక మీదుగా అద్దంకి నార్కెట్ పల్లి జాతీయ రహదారికి వెళ్లే మార్గంలో ఉన్న ఈ వాగు కొంత భాగం గుర్రపు డెక్కతో అల్లుకుపోయి ఆకులు పూలతో నిండిపోయి ఆహ్లాదకరంగా ఉంది. పచ్చదనం ఆస్వాదించడం కోసం గ్రామస్తులు రావడం, ఆరహదారి వెంట వెళ్తున్న వారు లోలెవల్ చప్టా వద్ద ఆగి సెల్ఫీలు, ఫొటోలు తీసుకొని ఆనంది స్తున్నారు. ప్రస్తుత వర్షాకాలం దష్ట్యా గుర్రపు డెక్క నీటి ప్రవాహానికి ఆటంకమని అధిక వర్షాలకు గ్రామంలోకి వరద నీరు వచ్చే ప్రమాదంతో సమీపంలో వాగు నీటిపై ఆధారపడి పంటలు సాగు చేసే రైతుల ఇబ్బందులు దృష్టిలో ఉంచుకుని గ్రామస్తులు రైతుల ఫిర్యాదు మేరకు ఉపాధిహామీ పథకం కూలీలు గుర్రపు డెక్క ఆకును తొలగిస్తున్నారు.

ఎన్ఎస్‌పి కాలువ పూడికతీత పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే

నరసరావుపేట నియోజకవర్గం రొంపిచర్ల మండలం వీరవట్నం సుబ్బయ్యపాలెం గ్రామాల మీదుగా పాతమాగులూరు వెళ్లే ఎన్ఎస్.పి కాలువలో పూడికతీత పనులను ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు ప్రారంభించారు. ఎన్ఎస్.పి కాలువ పరిసర ప్రాంతంలో ఇరువైపులా

పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే అరవిందబాబు

ఉన్న గడ్డి పిచ్చి మొక్కలను తొలగించాలని అధికారులను ఆదేశించారు. కూటమి ప్రభుత్వం రైతులకు అన్ని విధాలుగా సహాయా సహకారాలు అందించడానికి ఎంతో కృషి చేస్తుందన్నారు. త్వరలో రైతులకు అన్నదాత సఖీభవ పథకం కింద ఆర్ధిక సహాయం అందించనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. కార్యక్రమంలో టిడిపి రొంపిచర్ల మండల అధ్యక్ష కార్యదర్శిలుపల్లెల నాగిరెడ్డి, గాడిపర్తి సురేష్,ఏఎంసి చైర్మన్ మొండితోక రాణిరామారావు, నాయకులు చల్లా సుబ్బారావు కూటమి నాయకులు కార్యకర్తలు రైతులు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

విద్యుత్ మీటర్ల మార్పు, ఇంటింటి సర్వేను అడ్డుకోవాలి

ప్రజాశక్తి-తెనాలిరూరల్

విద్యుత్ మీటర్ల మార్పు, ఇంటింటి సర్వేను అడ్డుకోవాలని సిపిఎం నాయకులు కొల్లిపర బాబుప్రసాద్ కోరవారు. చెంచుపేట పిఎన్ఆర్ భవన్ ప్రజాసంఘాల కార్యాలయంలో ఆదివారం రాడ్ బెండింగ్ కార్మికులతో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బాబు ప్రసాద్ మాట్లాడుతూ ఇంటి యజమానుల ప్రమేయం లేకుండా పనిచేస్తున్న విద్యుత్ మీటర్లను తొలిగించి కొత్త విద్యుత్ మీటర్లు అమర్చడం నిబంధనలకు విరుద్ధమని అన్నారు. కొత్త విద్యుత్ మీటర్ల కారణంగా రాబోయే రోజుల్లో ప్రజలపై భారీ భారం పడనున్నదని అన్నారు అంతేకాకుండా విద్యుత్ చార్జీలతో పాటు నిత్యవసర సరుకులు ధరలు కూడా ఆకాశాలుంటాయని చెప్పారు డేటా పదిహేను శాతం అదనంగా కట్టాలంటే కష్టపడాల్సిన పరిస్థితి నెలకొంటుందని అన్నారు మీటర్లు అమర్చుతాన్ని ప్రస్తుతం చేస్తున్న సర్వేని అడ్డుకోవాలని జనరల్ బాడీ సమావేశంలో తీర్మానించారు కార్యక్రమంలో కె.వెంకటేశ్వర్లు, శెట్టి రవికుమార్, హుస్సేన్ వలి, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సిపిఎం నాయకులు కొల్లిపర బాబుప్రసాద్

మాట్లాడుతున్న జడ్జి వివేక్ వర్ధన్

వృద్ధులు నిరాదరణకు గురికాకుండా చూడాలి

ప్రజాశక్తి - తెనాలి

సమాజంలో వృద్ధులను నిరాదరణకు గురికాకుండా చూడాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపై ఉందని ఒకటవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి పి.వివేక్‌వర్ధన్ అన్నారు. మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక పెన్షనర్స్ అసోసియేషన్ హాలులో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. సదస్సులో ముఖ్యఅతిథిగా ఒకటవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి పి. వివేక్ వర్ధన్ మాట్లాడారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు బేతాళ ప్రభాకరరావు మాట్లాడుతూ వృద్ధులు ఏ విధంగా నిరాదరణకు గురి అవుతున్నారో వివరించారు. వారికి చేయూత అందించటమే ఈ న్యాయ విజ్ఞాన సదస్సు ఉద్దేశమని చెప్పారు. జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత వేజళ్ల ఉమామహేశ్వర్, పెన్షనర్స్ అసోసియేషన్ అసోసియేట్ అధ్యక్షులు జి.సుబ్బారావు మాట్లాడుతూ వఅద్దులకు తమ అసోసియేషన్ అండగా ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో స్వరలయ వేదిక అధ్యక్షులు లక్కరాజు సాయి, న్యాయ సేవా అధికార సంస్థ సూపరింటెండెంట్ మహబూబ్, పెన్షనర్లు సంస్థ కార్యదర్శి సూర్యప్రకాశరావు, సోమయ్య శాస్త్రి పాల్గొన్నారు.

20న ఉచిత మెగా వైద్యశిబిరం

ప్రజాశక్తి - మంగళగిరి

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సతీమణి భువనేశ్వరి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని నియోజక వర్గ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఈనెల 20వ తేదీన నగరంలోని పాత బస్టాండ్ సెంటర్ సమీపంలోని వైష్ణవి కళ్యాణ మండపంలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు టిడిపి నియోజకవర్గ నాయకులు తెలిపారు.

పంట కాల్వల మరమ్మతులు వేగవంతం

ప్రజాశక్తి-తెనాలిరూరల్

పంట కాల్వల మరమ్మతులు వేగవంతంగా చేపట్టాలని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. సాగునీరు అందాల్సిన పంట కాల్వల్లో ప్లాస్టిక్ వ్యర్థాలు పేరుకుపోవడంతో నీటిపారుదలలో ఆటంకం తలెత్తుతుందని తెలిపారు. కొలకలూరు, కోపల్లె గుడివాడలో జరుగుతున్న పంట కాల్వల నిర్వహణ పనులను ఆదివారం ఆయన పరిశీలించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ తడిచెత్త - పొడిచెత్త సేకరణలో సహకరించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. కృష్ణ డెల్టా పరిధిలో దిగువప్రాంతాల రైతులకు సైతం సాగునీరు పారుదల అయ్యేలా పూర్తి చర్యలు తీసుకున్నా మన్నారు. రూ. 1.43 కోట్ల వ్యయంతో 47 కిలోమీటర్ల మేరకు కాల్వల మరమ్మతులను చేపట్టామన్నారు. వ్యవసాయ సాగుకు కీలకమైన నీటిపారుదల వ్యవస్థకు స్థానిక నేతలు, నీటి సంఘాల ప్రతినిధులు అధికారులకు సహకరించాలన్నారు. అనవసరమైన ప్లాస్టిక్ వ్యర్థాలను కాల్వల్లో విసరడం కారణంగా వ్యవసాయ కాల్వల్లో నీటి పారుదల వ్యవస్థకు ఆటంకం ఏర్పడుతుందని తెలియజేశారు. మున్సిపాలిటి నిర్వహిస్తున్న తడిచెత్త, పొడిచెత్త సేకరణలో ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలని పేర్కొన్నారు.

కాల్వల నిర్వహణ పనులను పరిశీలిస్తున్న మంత్రి నాదెండ్ల మనోహర్

40 ఏళ్ల అ'పూర్వ' విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

ప్రజాశక్తి - ప్రత్తిపాడు

ప్రతి ఒక్కరి జీవితంలో స్నేహితుల పాత్ర కీలకమని, ఆటపాటలు, చిలిపి పనులు, కష్టసుఖాలు ఇలా ఏదైనా మన వెన్నంటే ఉండి, నేనున్నానంటూ ధైర్యం చెప్పేదే స్నేహం. ఆనందం, బాల్యస్మృతులు, కరచాలనాలు, చెమ్మగిల్లిన కళ్ళతో అలింగనాలు, గురువుల మందలింపులు తలుచుకుంటూ ఒకసారి వయస్సు మరచిపోయి చిన్న పిల్లల కేరింతలతో సెయింట్ గ్జేవియర్స్ ఉన్నత పాఠశాల ప్రాంగణం కోలాహలంగా మారింది. ఈ ప్రాంగణంలో అడుగు పెడుతూనే హోదాలను మరిచి ఒకరినొకరు ఆత్మీయంగా పలకరిస్తూ యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. మండల పరిధిలోని మేజర్ పంచాయితీ గ్రామం ముట్లూరు సెయింట్ గ్జేవియర్స్ ఉన్నత పాఠశాలలో 1985-1986 విద్యా సంవత్సరంలో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం పండుగగా జరిగింది. సమ్మేళనంలో తమ గురువుల బోధనలు, కుటుంబ పరిస్థితులు, నాటి చిలిపి చేష్టలను క్రమశిక్షణ పేరుతో గురువుల దండనలు తలుచుకుంటూ సాగిన పూర్వ విద్యార్థుల ప్రసంగాలు ఆకట్టుకున్నాయి. ఆటలు, పాటలు అలరించాయి. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు కుంచాల శివయ్య, పాలా శ్రీను, అల్లం శివనాగేశ్వరావు, చట్టు యల్లయ్య, చుక్క ఏలీయా, గేరా సత్తయ్య, మొవ్వా సురేష్, రావూరి ఆచారి, ఐనంపూడి అమ్మాజీ,కూరపాటి పద్మజా, ఉండవల్లి వాణి, రజిని, రామాదేవి, ప్రత్తి విజయశ్రీ, గుర్రం సీతారావమ్మా, తదితరులు పాల్గొన్నారు.

ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

ప్రపంచ స్థాయిలో చేనేత గుర్తింపునకు రాష్ట్ర ప్రభుత్వం కృషి

ప్రజాశక్తి - మంగళగిరి

ప్రపంచ స్థాయిలో చేనేతకు తగిన గుర్తింపుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖా మంత్రి సత్య కుమార్ యాదవ్ అన్నారు. ఆదివారం మంగళగిరి జాతీయ రహదారి వెంబడి తెనాలి సీఎన్ఆర్ హ్యాండ్లూమ్స్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా మంత్రి సత్య కుమార్ యాదవ్ కార్మికులు, సిబ్బందితో ముచ్చటించి మగ్గంపై చీరను నేశారు. ఈ సందర్భంగా సీఎన్ఆర్ హ్యాండ్లూమ్స్‌లోని పట్టు, కాటన్ వస్త్రాలు, ఇతర డ్రెస్ మెటీరియల్స్ తయారీ, పద్ధతులు, నాణ్యత, నిర్వహణ గురించి సీఎన్ఆర్ హ్యాండ్లూమ్స్ యజమాని, ఏపీఎంఎస్ ఐడీసీ ఛైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావును అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర అభివృద్ధికి చేనేత రంగం ఒక మూల స్తంభంగా అభివర్ణిస్తూ ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహం వల్ల చేనేత రంగం ప్రగతి పథంలో సాగుతోందని మంత్రి పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సత్య కుమార్ యాదవ్‌కు ఏపీఎంఎస్ఐడీసీ ఛైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు దుశ్శాలువా కప్పి సత్కరించారు.

మంగళగిరిలో సిఎన్ఆర్ హ్యాండ్లూమ్‌ను సందర్శించిన మంత్రి సత్య కుమార్, తెనాలిలో పోస్టర్ ఆవిష్కరిస్తున్న మంత్రి

డయేరియా నివారణ అవగాహన పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - తెనాలి

డయేరియా నివారణ అవగాహన కార్యక్రమాల పోస్టర్ను రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆవిష్కరించారు. ఓ ప్రైవేట్ కార్యక్రమంలో పాల్గొనేందుకు తెనాలి వచ్చిన ఆయన పోస్టర్ ఆవిష్కరణ సందర్భంగా మాట్లాడుతూ ఈనెల 16 నుంచి జూలై నెలాఖరు వరకు నిర్వహించే డయేరియా అవగాహన కార్యక్రమాలు పటిష్టంగా చేపట్టాలన్నారు. కార్యక్రమంలో వైద్య ఆరోగ్యశాఖ మౌలిక సదుపాయాల సంస్థ చైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు, డిఎంహెచ్ఓ డాక్టర్ కె.విజయలక్ష్మి, డాక్టర్ ఎ శ్రావణ్ బాబు, డాక్టర్ ఇ.అన్నపూర్ణ, డాక్టర్ వి.ప్రియాంక , ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

దీక్షల్లో పాల్గొన్న కార్మికులు

194వ రోజుకు చేరిన దీక్షలు

ప్రజాశక్తి- తాడేపల్లి

తమకు రావలసిన బకాయిల కోసం ఏ సి సి సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికులు చేస్తున్న దీక్షలు ఆదివారం నాటికి 194 రోజుకు చేరుకున్నాయి. దీక్షలో సాంబయ్య, సుబ్బారావు, నాగేశ్వరరావు, నవనీతం, బి.సూర్యప్రకాష్, కూర్చున్నారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు కూరపాటి స్టీవెన్ మాట్లాడుతూ ఎసిసి కార్మికుల సమస్యను పరిష్కరించడానికి రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకోవాలని కోరారు. కార్మిక సమస్యలను పరిష్క రించి మంత్రి నారా లోకేష్ తన చిత్తశుద్ధి నిరూపించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో భాష, అగ్గయ్య,సాంబయ్య, పిచ్చయ్య, గురవయ్య, దుర్గా భవాని,షేక్ ఇమాంబి, తుపాకుల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

రేపు మంగళగిరిలో వామపక్షాలు నిరసన

ప్రజాశక్తి - మంగళగిరి

పాలస్తీనాపై ఇజ్రాయిల్ దాడులను ఖండిస్తూ వామపక్షాల ఆధ్వర్యంలో ఈనెల 17వ తేదీ ఉదయం 10 గంటలకు మంగళగిరి పట్నంలోని అంబేద్కర్ సెంటర్లో నిరసన కార్యక్రమం చేస్తున్నట్లుగా సిపిఎం పట్టణ కార్యదర్శి వివి జవహర్లాల్, సిపిఐ పట్టణ కార్యదర్శి ఏ ప్రభాకర్, సిపిఐ ఎంఎల్ నాయకులు కే కోటేశ్వరావు ఆదివారం ఒక ప్రకటన తెలిపారు. వామపక్షాల కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వారు కోరారు.

మాట్లాడుతున్న డాక్టర్ వివేక్

బ్రెయిన్ స్ట్రోక్‌ను సకాలంలో గుర్తిస్తే ఉపశమనం

ప్రజాశక్తి - గుంటూరు

సకాలంలో అందించే వైద్యం ద్వారానే బ్రెయిన్‌స్ట్రోక్ నుండి ఉపశమనం లభిస్తుందని కిమ్స్ హాస్పిటల్ కన్సల్టెంట్ న్యూరో రేడియాలజిస్ట్ అండ్ ఇంటర్వెన్షనల్ వైద్యులు డాక్టర్ లంకా వివేక్ అన్నారు. ఆదివారం అవగాహన సంస్థ ఆధ్వర్యంలో అరండల్‌పేటలోని సంస్థ కార్యాలయంలో న్యూరాలజీ సమస్యలపై ఆరోగ్య సభ నిర్వహించారు. డాక్టర్ లంకా వివేక్ మాట్లాడుతూ సాధారణంగా ఏ అనారోగ్య సమస్య అయినా గాయాలు, రక్తంలో మార్పు, ఆటో ఇమ్యూన్ డిసార్డర్, ట్యూమర్, జన్యుపరంగా వస్తాయన్నారు. దురలవాట్లకు దూరంగా ఉంటూ.. ఆకు కూరలు తింటూ మంచి పోషక విలువలు కలిగిన ఆహారాన్ని తీసుకోవాలని, మనసు ఆందోళనలకు గురి కాకుండా ఉంటే బ్రెయిన్ స్ట్రోక్‌కు బారిన పడే అవకాశం తక్కువగా ఉంటుందన్నారు. అల్జీమర్స్ సమస్యకు గురైన వారిలో ముందుగా ఆ రోజు లేదా గత కొన్ని రోజులకు సంబందించిన విషయాలు మర్చిపోవడం.. రెండవ దశలో కొన్ని సంవత్సరాల క్రితం విషయాలు మరిచిపోవడం.. మూడవ దశలో చాలా సంవత్సరాల క్రితం విషయాలు మరిచిపోవడం జరుగుతుందన్నారు. అనంతరం ఫిట్స్, డెమెన్షియా వ్యాధుల గురించి వివరించారు. అనంతరం డాక్టర్ వివేక్‌ను ఆవగాహన సభ్యులు సత్కరించారు. ఆరోగ్య సభకు టీవీ సాయిరాం కోఆర్డినేటర్‌గా వ్యవహరించగా జెకెసి కాలేజ్ విశ్రాంత అధ్యాపకులు ఆర్. రామచంద్రరావు, డాక్టర్ రవికుమార్, జనవిజ్ఞాన వేదిక చలమారెడ్డి పాల్గొన్నారు.

పల్నాడులో ఫ్యాక్షనిజాన్ని సహించం

హత్యరాజకీయాలకు చంద్రబాబు వ్యతిరేకి

గుండ్లపాడు పర్యటనలో ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు, ఎమ్మెల్యే బ్రహ్మారెడ్డి

ప్రజాశక్తి - వెల్దుర్తి

పల్నాడులో ఫ్యాక్షన్‌ను ఎట్టిపరిస్థితిలో సహించబోమని నరసరావుపేట ఎంపీ లావు శ్రీ కష్ణదేవరాయలు, ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. వెల్దుర్తి మండలం, గుండ్లపాడు గ్రామంలో ఆదివారం వారు పర్యటించారు. ఇటీవల ప్రత్యర్థుల చేతిలో హత్యకు గురైన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు జెవిశెట్టి వెంకటేశ్వర్లు, కోటేశ్వరరావు కుటుంబ సభ్యులను పరామర్శించారు. ముందుగా బొదిలవీడు గ్రామ శివారులో హత్య జరిగిన ప్రదేశాన్ని ఎంపీ సందర్శించారు. హత్య జరిగిన విధానాన్ని ఎమ్మెల్యే జూలకంటి ఎంపీకి వివరించారు. అనంతరం దివంగత జెవిశెట్టి వెంకటేశ్వర్ల, కోటేశ్వరరావు గృహాలకు వెళ్లి.., వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి.., అన్నీ విధాలుగా పార్టీ అండగా ఉంటుందని ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎంపీ, ఎమ్మెల్యే మాట్లాడుతూ.. జెవిశెట్టి సోదర్ల కుటుంబాల చేస్తున్న ఆర్తనాదలు తననుఎంతగానో కలిచి వేస్తోందని ఎంపీ లావు అవేదన వ్యక్తం చేశారు. ఏడాది కాలంలో పల్నాడు ప్రాంతంలో ఎక్కడా అక్రమ కేసులు, అక్రమంగా అరెస్టులు, దాడులు లేవని, ప్రశాంతంగా పాలన సాగిస్తున్న ప్రాంతంలో వైసీపీ నాయకులు కుట్రలు చేస్తున్నారని ఎంపీ వాపొయ్యారు. జెవిశెట్టి సోదర్లను హత్య చేసిన ఏ ఒక్కరిని వదిలే ప్రసక్తే లేదని, పాత్రదారులు, సూత్రదారులను కఠినంగా శిక్షిస్తామని చెప్పారు. అసాంఘీక శక్తులపై ఉక్కుపాదం మోపి.., పల్నాడులో శాంతిని నెలకొల్పొందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నారని అన్నారు. త్వరలో చంద్రబాబుతో జెవిశెట్టి కుటుంబ సభ్యుల తో భేటీ ఏర్పాటు చేసి.., బాధిత కుటుంబాన్ని ఆదుకుంటా మన్నారు. ఉద్యోగం, పక్కా ఇంటి నిర్మాణానికి ప్రభుత్వంతో పాటు తమవంతు సాయం అందిస్తామని ఆయన హామీ ఇచ్చారు.

జెవిశెట్టి సోదరులకు నివాళి అర్పిస్తున్న ఎమ్మెల్యేలు

పల్లెల్లో చిచ్చుపెడితే ఖబడ్డార్..!

మాచర్ల నియోజకవర్గంలోని పచ్చని పల్లెల్లో చిచ్చు రాజేయ్యాలని చూస్తే ఖబడ్దార్ అని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి హెచ్చరించారు. జెవిశెట్టి సోదర్ల హత్యలకు చట్టప్రకారం శిక్షలు పడేవరకు పోరాడతామని ఆయన చెప్పారు. వారి కుటుంబాలకు పార్టీ అండగా ఉండటమే కాకుండా, సామాజిక భరోసా కల్పిస్తామని హామీ ఇచ్చారు. అరాచక శక్తులు వెన్నుతట్టే జగన్ రెడ్డి.., వారికి ఏదో అన్యాయం జరుగుతోందని ధర్నాలు చేయడం హాస్యాస్పందంగా ఉందన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు అహర్నిశలు పరిశ్రమలు, పెట్టుబడులు గురించి ఆలోచిస్తుంటే.. మరోవైపు జగన్ రెడ్డి ప్రాంతాలు, మతాలు, కులాల మధ్య చిచ్చురేపుతున్నారని విమర్శించారు. కార్యక్రమంలో ఎం దారు నాయక్, యాగంటి మల్లికార్జునరావు, కుర్రి శివారెడ్డి, కళ్లెం రామాంజనేయరెడ్డి, వజ్రం నాయక్, రాజబోయిన మధు,జల్లెల కొండలు,మాచర్ల నియోజకవర్గ స్థాయి తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

'రాష్ట్రంలో గొడవలు సృష్టించాలన్నదే జగన్ లక్ష్యం'

ప్రజాశక్తి - మాచర్ల

సమావేశంలో మాట్లాడుతున్న యాగంటి మల్లికార్జునరావు

ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు దివాలా దశలో ఉన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని తిరిగి అభివృద్ధి వైపు పరుగులు పెట్టిస్తున్న తరుణంలో రాష్ట్రంలో గొడవలు సృష్టించాల న్నదే జగన్ లక్ష్యంగా కనపడుతోందని మార్కెట్‌యార్డ్ మాజీ చైర్మన్ యాగంటి మల్లికార్జున అన్నారు. ఆదివారం యాగంటి మల్లికార్జున రావు తన కార్యాలయంలో విలేకరు లతో మాట్లాడారు. గత ఐదేళ్ల పాలనలో జగన్మోహన్ రెడ్డి రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసి అభివృద్ధి లేకుండా చేశారని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే రాష్ట్రం అభివృద్ధి వైపు అడుగులు వేస్తోంద న్నా రు. ఎన్నికలకు ముందు సూపర్ సిక్స్ పథకాలు ప్రకటించిన చంద్రబాబు చెప్పిన విధంగానే పథకాలు అమలు చేస్తున్నా రన్నారు. తల్లికి వందనం కింద రూ.13 వేలు పిల్లల తల్లుల ఖాతాలో జమ చేసి మిగతా రూ.2వేలు పాఠశాలల అభివృద్ధికి ఖర్చు పెడతామని కూటమి ప్రభుత్వం చెప్పిన విషయం గుర్తు చేశారు. రూ.2 వేలు లోకేష్ తన ఖాతాలో వేసుకున్నాడని జగన్ విమర్శించడానికి తప్పుపట్టారు. గత ప్రభుత్వంలో కూడా పాఠశాల అభివృద్ధి పేరుతో 2 వేలు జగన్ కట్ చేశారని గుర్తుచేశారు. సమావేశంలో తిక్క కొండ లు, దుర్భకుల ప్రసాద్, గాజుల ఆంజనేయులు, మాజీ కౌన్సి లర్ సంతోష్, బాదం బాయ్ పాల్గొన్నారు.

నరసరావుపేటలో దావత్ బిర్యానీ సెంటర్ ప్రారంభం

బిర్యానీ సెంటర్ ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే అరవిందబాబు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

హోటల్ రంగంలో అత్యంత విశేష అనుభవం కలిగిన హోటల్ అరిటాకు, నెల్లూరి చేపల పులుసు స్థాపించి పట్టణ ప్రజలకు కొత్త రుచులు పరిచయం చేసిన ఆవుల సుబ్బారావు నరసరావుపేట పట్టణం పల్నాడు రోడ్డులో నూతనంగా దావత్ బిర్యానీ సెంటర్ ఏర్పాటు చేశారు. ఆదివారం ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడకు మేళ తాళాలతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుబ్బారావును అభినందించారు. సుబ్బా రావు మాట్లాడుతూ నరసరావుపేట పరిసర గ్రామాల ప్రజలకు నాణ్యమైన ఆహారం అన్ని వర్గాల ప్రజలకు తక్కువ ధరకు అందించేందుకు కృషి చేస్తున్నామన్నారు. తమ హోటళ్లలో అత్యంత నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ ఆహార పదార్థాలు తయారు చేస్తున్నామని రుచికి, శుచికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. ఆహార రంగంలో అత్యంత అనుభవం కలిగిన వంట మాస్టర్లచే ఆహార పదార్థాలు తయారు చేస్తున్నామన్నారు. ఎన్నో ఏళ్లుగా తమను ఆదరిస్తున్న కస్టమర్లకు కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస రెడ్డి పాల్గొన్నారు.

శిబిరంలో మాట్లాడుతున్న డాక్టర్ మంజు

రక్తహీనతపై ఉచిత వైద్యశిబిరం

ప్రజాశక్తి - చిలకలూరిపేట

ఎప్పటికప్పుడు పరీక్షలు చేయించుకుంటూ రక్తహీనత ఏర్పడకుండా చూసుకోవాలని ప్రముఖ డయాబెటాలజిస్టు డాక్టర్ మంజు చెప్పారు. ఇన్నర్‌వీల్ క్లబ్ ఆఫ్ చిలకలూరిపేట, మంజు నర్సింగ్ సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం అనీమియా (రక్త హీనత)కు సంబంధించి ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. పట్టణంలోని మంజు నర్సింగ్‌హోమ్‌లో నిర్వహించిన శిబిరానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై రక్తహీనతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రక్తహీనత ఉన్నవారు త్వరగా అలిసిపోవడం, ఊపిరి పట్టినట్టుగా ఉండడం, చర్మం పాలిపోవడం, రక్తపోటు పెరగ డం, ఊపిరిపీల్చడం కష్టంగా ఉండడం వంటి లక్షణాలు కని పిస్తాయన్నారు. శరీరంలో ఎర్ర రక్తకణాలు తగినంత లేనప్పుడు లేదా హిమోగ్లోబిన్ తక్కువగా ఉన్నప్పుడు రక్తహీనత వస్తుందని వెల్లడించారు. శిబిరంలో 80 మంది రోగులకు రక్తపరీక్షలు, షుగర్ టెస్టులు చేసి, ఉచితంగా మందులు అందజేశారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షురాలు గట్టు సరోజిని మాట్లాడుతు తమ క్లబ్ తరుపున ఈ ఏడాది నిర్వహించిన 100 కార్య క్రమమని తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ గట్టు రంగారావు, క్లబ్ పాస్ట్ ప్రెసిడెంట్ తియ్యగూర రమాదేవి, ఇన్‌కమింగ్ సెక్రటరీ చైతన్య, ఏసీ మెంబర్ కోలావిజయలక్ష్మి, డిస్ట్రిక్ చైర్మన్ ప్రేమలత పాల్గొన్నారు.

వృద్ధురాలికి ఇంటి వద్ద రేషన్ అందజేస్తున్న డీలర్

వృద్ధులు, వికలాంగులకు ఇంటి వద్దకే రేషన్ సరఫరా

ప్రజాశక్తి - విజయపురిసౌత్

మాచర్ల మండలం విజయపురిసౌత్ లోని రేషన్ డీలర్లు ప్రభుత్వ ఆదేశాల మేరకు వృద్ధులు, వికలాంగులకు ఇంటి వద్దకే వెళ్లి రేషన్ సరుకులను అందజేశారు. రేషన్ డీలర్ కట్టా రాజు మాట్లాడుతూ ఒకటో తేదీ నుంచి 15వ తేదీ వరకు ఉదయం 8 నుంచి 12 గంటల వరకు, సాయంత్రం 4 నుంచి రాత్రి 8 గంటల వరకు రేషన్ దుకాణాలు తెరిచి సరుకులు పంపిణీ చేస్తున్నామన్నారు. వృద్ధులు, వికలాంగులకు వారికి కావల్సిన సమయంలో సరుకులను ఇంటికి వెళ్ళి అందజేస్తున్నామని చెప్పారు. వైసీపీ ప్రభుత్వంలో తీసుకువచ్చిన ఎండియూ ఆపరేటర్‌లతో ప్రజలు నరకం చూశారన్నారు. ఎండియూ ఆపరేటర్ ఒక్కరోజే ఇచ్చే రేషన్ సరుకుల కోసం పనులు మానుకొని వీధుల్లో పడిగాపులు కాయాల్సిన పరిస్థితి పోయిందని ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు.

ఎస్‌టిఓ సత్కరిస్తున్న పెన్షనర్స్

ఎస్‌టిఒకు పెన్షనర్ల సన్మానం

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

సత్తెనపల్లి నుండి పెదకూరపాడు ట్రెజరీ ఆఫీసునకు బదిలీ అయినా ఎస్ టి ఓ బీ ఆర్ కె కుమార్ కు ఘనంగా వీడ్కోలు పలికారు. వారి సేవలను కొనియాడారు.పెన్షనర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సత్కారించారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి కె.బీ.ఆర్.జె ప్రసాద్, గద్దె మురహరిరావు, దాసరి శంగారం, పి.వెంకటేశ్వరరావు అంకాళ్ల ప్రభుదాస్, అంబేద్కర్ నారాయణ ఇబ్రహీం మహంకాళి పాల్గొన్నారు.

ఫీజుల దోపిడీని అరికట్టండి

ప్రజాశక్తి-చిలకలూరిపేట

కూటమి ప్రభుత్వం ఫీజుల దోపిడీని అరికట్టాలని ఏపీ గిరిజన సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు బి. శ్రీను నాయక్ అన్నారు. ఆదివారం పట్టణంలోని సంఘం కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ కార్పొరేట్, ప్రైవేట్ పాఠశాలల యజమాన్యాలు విద్యను వ్యాపారంగా చేసుకుంటున్నాయని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం తక్షణమే ఫీజుల నియంత్రణపై ప్రతిష్టమైన చర్యలు చేపట్టాలన్నారు. కొన్ని పాఠశాలల యాజమాన్యాలు విద్యార్థులకు టీసీలు ఇవ్వకుండా ఇబ్బందులు గురి చేస్తున్నారని తెలిపారు. అలాంటి పాఠశాలలపై అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. రికగ్నైజేషన్ లేని పాఠశాలలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అధికారులు తగు చర్యలు తీసుకోకపోతే ప్రత్యక్ష ఆందోళన చేయాల్సి వస్తుందని హెచ్చరించారు.

నిరుద్యోగులకు ఇచ్చిన హామీ నిలబెట్టు కోవాలి

ప్రజాశక్తి-చిలకలూరిపేట

నిరుద్యోగులకు ఎన్నికల్లో ఇచ్చిన నిరుద్యోగ భృతి హామీని అమలు పరచాలని ఏఐవైఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి సుభాని డిమాండు చేశారు. ఈ సందర్భంగా స్థానిక సీపీఐ కార్యాలయంలో పోస్టర్లు ఆవిష్కరించారు. అనంతరం సుభాని మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల ప్రచార కార్యక్రమంలో నిరుద్యోగులకు ప్రతినెలా నిరుద్యోగ భృతి రూ.3వేలు హామీ ఇచ్చి ఎందుకు ఇవ్వలేదని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగులకు ఉ పాధి అవకాశాలు కల్పించి, నిరుద్యోగ భృతిని ఇవ్వాలనీ, లేనిపక్షంలో ప్రత్యక్ష ఆందోళనకు పిలుపునిస్తామని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఏఐ వైఎఫ్ ఏరియా కార్యదర్శి కే మల్లికార్జున్, పట్టణ కన్వీనర్ రాంబాబునాయక్, నాయకులు రవి, లక్ష్మి పతి పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేస్తున్న టిడిపి నాయకులు

మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి - బెల్లంకొండ

బెల్లంకొండ మండలం నాగిరెడ్డిపాలెం గ్రామంలో ఎస్టి కాలనీకి చెందిన కుంభ వరలక్ష్మి గుండెపోటుతో మరణించారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ ఆదేశాల మేరకు నాగిరెడ్డిపాలెం తెలుగుదేశం పార్టీ నాయకులు ఆ కుటుంబాన్ని పరామర్శించి వారి కుటుంబానికి రూ. 5వేలు ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు వెన్నా సీతారామిరెడ్డి గ్రామ పార్టీ అధ్యక్షులు వీరారెడ్డి చింతా రెడ్డి చావలి వెంకట్రావు మన్యం వెంకటేశ్వర్లు పొన్న వెంకటేశ్వర్లు మాణికుల గణపతి ఏకశిరి చెంచయ్య దుగ్గి కుప్పారావు చింతపల్లి అచ్చయ్య కొజ్జా శ్రీనివాసరావు పాల్గొన్నారు.

సంక్షేమంతో కూడిన అభివృద్ధి ధ్యేయం : కేంద్ర మంత్రి చంద్రశేఖర్

ప్రజాశక్తి - పెదకాకాని

సంక్షేమంతో కూడిన అభివృద్ధి కూటమి పార్టీ ధ్యేయమని కేంద్ర గ్రామీణ అభివృద్ధి కమ్యూనికేషన్స్ శాఖ సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు.ఆదివారం మండల పరిధిలోని తక్కెళ్ళపాడు గ్రామంలో మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు విగ్రహ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడుతూ బడుగు బలహీన విద్యావంతులు మేధావులను రాజకీయాల లోకి తెచ్చిన ఘనత ఎన్‌టిఆర్‌దే అన్నారు. ఎన్టీఆర్ దేశ రాజకీయాల్లోనే కీలక పాత్ర పోషించారు అన్నారు.నేడు అదే బాటలో ఆయన మనువడు నారా లోకేష్ యువకులను విద్యావంతులను రాజకీయాల్లోకి తీసుకువస్తున్నారన్నారు. గత వైసిపి ప్రభుత్వం రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిందని



సిఎం సహాయ నిధి చెక్కులు అందిస్తున్న మంత్రి, ఎమ్మెల్యే

అందిన కాడికి ప్రజలను దోచుకుందన్నారు. ఆ భారం ఇప్పుడు కూటమి ప్రభుత్వంపై పడింది అన్నారు. రాష్ట్రంలో అప్పులు పేరుకుపోయినప్పటికీ ప్రజలకు అందవలసిన సంక్షేమ పథకాలు ఏమీ ఆపడం లేదన్నారు. దీనిని బట్టి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చిత్తశుద్ధి లాంటిదో తెలుస్తుంది అన్నారు. పొన్నూరు నియోజకవర్గ శాసన సభ్యులు ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం పంచాయతీ వ్యవస్థను సర్వనాసం చేసి గ్రామాల అభివఅద్ధిని కుంటుపడేలా చేసింది అన్నారు. టిడిపికి పెద్ద ఆస్తి అంటే అది కార్యకర్తలే అని కార్యకర్తలు పార్టీని అధికారులు తీసుకురావడానికి ఎంత కష్టపడ్డారో అంతే క్రమశిక్షణతో పార్టీ మరింత బలోపేతానికి కృషి చేయాలి అన్నారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వలివేటి మురళీకృష్ణ పలు గ్రామాల సర్పంచులు తెలుగుదేశం, జనసేన, బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

శ్రీశ్రీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కళా వేదిక బృందం

సామాజిక చైతన్య స్ఫూర్తి ప్రదాత శ్రీశ్రీ

ప్రజాశక్తి - తెనాలి

యువతలో సామాజిక చైతన్యాన్ని రగిలించేలా సాహిత్యానికి పదును పెట్టిన సాహితీ దిగ్గజం శ్రీ శ్రీ అని శ్రీ శ్రీ కళావేదిక జిల్లా అధ్యక్షులు రంగిశెట్టి రమేష్ అన్నారు. స్థానిక కార్యాలయంలో ఆదివారం శ్రీ శ్రీ వర్ధంతి సభ నిర్వహించారు. సభకు అధ్యక్షత వహించిన డాక్టర్ రంగిశెట్టి రమేష్ మాట్లాడుతూ శ్రీశ్రీ రచించిన మహా ప్రస్థానం శ్రామిక, కర్షక, బడుగు బలహీనర్గాల్లో స్ఫూర్తిని నింపిందన్నారు. సంస్థ కార్యదర్శి ఆళ్ళ నాగేశ్వరరావు మాట్లాడారు. తొలుత శ్రీ శ్రీ చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఆంధ్ర ప్రదేశ్ ప్రజా నాట్య మండలి ప్రధాన కార్యదర్శి బొల్లిముంత కృష్ణ, ఈపూరు ప్రేమ్ కుమార్, పెద్దేటి యోహాన్, ఎస్ బదరీనాథ్, యం.వి. రఘునాథరావు, వి.భీమేశ్వర ప్రసాద్, చందు సూర్య, ఆళ్ళ సుజాత పాల్గొన్నారు.

మాట్లాడుతున్న నాయకులు

భవన నిర్మాణ సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలి

ప్రజాశక్తి - చేబ్రోలు

భవన నిర్మాణ కార్మిక సంఘం (సిఐటియు) మండల సమావేశం ఆదివారం చేబ్రోలు ఉపాధ్యాయ భవన్లో జరిగింది. ఎస్.కె.మస్తాన్‌వలి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో యూనియన్ జిల్లా కార్యదర్శి దండా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ వెంటనే భవన నిర్మాణ సంక్షేమ బోర్డు పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఎన్నికల్లో భవన నిర్మాణ కార్మికులకు ఇచ్చిన వాగ్దానాలు తక్షణమే అమలు చేయాలని అన్నారు. జూలై 23, 24 తేదీలలో గుంటూరులో జరిగే భవన నిర్మాణ కార్మికుల రాష్ట్ర మహాసభ జయప్రదానికి కార్మిక వర్గం సహకారం అందించాలని సందర్భంగా ఆయన కోరారు. అనంతరం మండలం నూతన అధ్యక్ష , కార్యదర్శులుగా పి. చౌడయ్య , ఎస్.కె.మస్తాన్‌వలి, ఉపాధ్యక్షులుగా రాజారావును ఎన్నుకున్నారు.

శిక్షణలో పాల్గొన్న విద్యార్థులు

టిజెపిఎస్ కాలేజీలో ముగిసిన వేసవి శిక్షణ

ప్రజాశక్తి - గుంటూరు

స్థానిక టిజెపిఎస్ కాలేజిలో ఆదివారం వేసవి శిక్షణ ముగింపు కార్యక్రమం నిర్వహించారు. ముగింపు కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ, కరెస్పాండంట్ కె.వి.బ్రహ్మం మాట్లాడారు. అనంతరం శిక్షణ తీసుకున్న క్రీడాకారులకు ప్రశంసా పత్రాలు, టిషర్ట్స్ సెక్రటరీ చేతుల మీదుగా అందించారు. కార్యక్రమంలో సమ్మర్ క్రీడా శిక్షణ కోఆర్డినేటర్, వ్యాయామ అధ్యాపకులు ఆర్.శివాజీ, కో కన్వీనర్ డాక్టర్ సుధీర్ కుమార్ పాల్గొన్నారు.

పాఠశాలల అభివృద్ధికి పూర్వ విద్యార్థులు తోడ్పడాలి

ప్రజాశక్తి - గుంటూరు

అత్యుత్తమ విద్యను అందించి, అభివృద్ధికి సోపానంగా నిలిచిన పాఠశాలల పురోభివృద్ధికి పూర్వ విద్యార్థులు తోడ్పడాలని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి కోరారు. ఆదివారం గుంటూరు బృందావన్ గార్డెన్స్‌లోని వేంకటేశ్వర దేవస్థాన కళ్యాణ మండపంలో జరిగిన పాటిబండ్ల సీతారామయ్య హైస్కూల్ పూర్వ విద్యార్థులైన ప్రజాప్రతినిధులు, అలాగే ఉపాధ్యాయులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. స్కూలు పూర్వ విద్యార్థి మోదుగుల వాసుదేవరెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో బ్రహ్మారెడ్డి మాట్లాడుతూ విద్య నేర్పి, విద్యార్థుల పురోభివృద్ధికి తోడ్పడిన పాఠశాలలకు జీవితాంతం రుణపడి ఉండాలన్నారు. మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్, గుంటూరు నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర మాట్లాడారు. పూర్వ విద్యార్థులు రాజకీయ నేత తాళ్ల వెంకటేష్ యాదవ్, ఎ.సి.పి గుంటుపల్లి శ్రీనివాస్, ప్రొఫెసర్ ద్వారక సుశీల తదితరులు మాట్లాడారు. అనంతరం ఉపాధ్యాయుల్ని, అలాగే జూలకంటి బ్రాహ్మారెడ్డి, వసంత

ఉపాధ్యాయుల్ని సత్కరిస్తున్న పూర్వ విద్యార్థులు

కృష్ణప్రసాద్, కోవెలమూడి రవీంద్రను పూర్వ విద్యార్థి సంఘ నాయకులు గోగినేని విజయ్ కుమార్, మోదుగుల వాసుదేవ రెడ్డి, జవహర్‌ల ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించి, జ్ఞాపికలు అందచేశారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు మున్సిపల్ ఈఈ నాగమల్లేశ్వరరావు, అర్.వి.అర్. మాజీ ప్రిన్సిపాల్ కోట శ్రీనివాస్, డాక్టర్ యశోద, శాంతిశ్రీ, అనంత శేఖర్, గట్టినేని వెంకటేశ్వర రావు, మండలి శ్రీనివాస్, గుమ్మడి సీతారామయ్య చౌదరి, పెద్ది శ్రీనివాస్, దివాకర్, కొమ్మినేని కోటేశ్వరరావు, బంగారు బాబు తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన రోటరీ కృత్రిమ కాళ్ల పంపిణీ

ప్రజాశక్తి - మంగళగిరి

రోటరీ క్లబ్ ఆఫ్ మంగళగిరి, రోటరీ క్లబ్ ఆఫ్ జూబ్లీ హీల్స్ వారి సంయుక్త ఆధ్వర్యంలో జూన్ 9 నుండి జరుగుతున్న రోటరీ కృత్రిమ కాళ్ళ పంపిణీ ఆదివారంతో ముగిసింది. 35 మంది వికలాంగులకు 'ప్రభా ఫుట్' కృత్రిమ కాళ్ళను అమర్చారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో రోటరీ గవర్నరు శరత్ చౌదరి మాట్లాడారు. ఈ శిబిరంలో మొత్తం 128 మంది వికలాంగులకు, ప్రభా ఫుట్ కృత్రిమ కాళ్లను అమర్చడమే కాకుండా వారికి ఈ కాళ్ళను ఉపయోగించి నవడం, మెట్లు ఎక్కడం, కాలు ముడుచుకొని కూర్చోవడం వంటివి నేర్పించి తర్ఫీదు ఇచ్చినట్లు, గుజరాత్ లోని భావ్ నగర్ నుండి వచ్చిన ప్రోస్తెటిస్ట్ & ర్థోటిస్ట్ డాక్టర్ రవి వాటలియ చెప్పారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ ఆఫ్ జూబిలీ హీల్స్ అధ్యక్షులు వి.సి.రెడ్డి, బాలకోటి రెడ్డి, రోటరీ క్లబ్ ఆఫ్ హైదరాబాద్

కృత్రిమ కాళ్ల లబ్ధిదారులతో రోటరీ క్లబ్ ప్రతినిధులు

డెక్కన్ డైరెక్టర్ త్రిపురనేని మురలి, రోటరీ క్లబ్ ఆఫ్ మంగళగిరి కార్యదర్శి అందె మురళి మోహన రావు, ప్రాజెక్టు ఛైర్మన్ అనిల్ చక్రవర్తి, క్లబ్ డైరెక్టర్లు పారేపల్లి నిరంజన్ గుప్త, వడ్లమూడి శ్రీనివాసరావు, చనుమోలు గోపాల్, ప్రగడ రాజశేఖర్, అందే రేవంత్ కుమార్, మాయకుంట క్రాంతి కుమార్, మునగపాటి నాగరాజన్, తదితరులు పాల్గొన్నారు.

బిసిల సంక్షేమానికి పాటుపడిన వ్యక్తి కేసన

మాట్లాడుతున్న డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్

ప్రజాశక్తి - తెనాలి

పార్టీలకతీతంగా బిసిల సంక్షేమానికి పాటుపడిన వ్యక్తి కేసన శంకరరావు అని కేంద్ర గ్రామీణాబివృద్ధి, సమాచార శాఖ సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. తెనాలి పౌర సంఘం ఆధ్వర్యంలో స్థానిక కొత్తపేటలోని రామకృష్ణ కవి కళాక్షేత్రంలో ఆదివారం జరిగిన కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బి.సి. సంక్షేమ సంఘం అధ్యక్షుడు కేసన శంకరరావుకు 'బి.సి. బంధు' బిరుదును ప్రదానం చేశారు. అనంతరం జొన్నాదుల నరసింహారావు అధ్యక్షతన జరిగిన సభలో డాక్టర్ పెమ్మసాని మాట్లాడుతూ ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నా బీసీల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళి పరిష్కారం కోసం అహర్నిశలు కృషి చేసిన వ్యక్తి కేసన శంకరరావు అని అన్నారు. రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, రాష్ట్ర మంత్రి సత్యకుమార్ యాదవ్, రాష్ట్రమంత్రి కె. పార్థ సారథి మాట్లాడారు. కేసన శంకరరావు జీవిత విశేషాలతో రూపొందిన 'జయహో బి.సి. బంధు కేసన శంకరరావు' పేరుతో అభినందన సంచికను డాక్టర్ పెమ్మసాని ఆవిష్కరించారు. జొన్నాదుల నరసింహారావు, ఫ్రీలాన్స్ జర్నలిస్ట్ షేక్ అబ్దుల్ హకీం జాని, ఓంకార్ ప్రసాద్ ఈ అభినందన సంచికకు సంపాదకులుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో బిసి సంఘాల నాయ కులు జాజుల శ్రీనివాస గౌడ్, కన్నా మాస్టార్, అన్నవరపు నాగమల్లేశ్వంరావు, బి. శ్రీనివాసరావు, జగన్నాధరావు, కోలా అశోక్, శివరాం బాలాజీ, టి. బ్రహ్మానంద శర్మ, వీరంకి రంగారావు, జొన్నాదుల వెంకటేశ్వరరావు, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

గేదెలకు వ్యాక్సిన్ వేయిస్తున్న డాక్టర్ ఎస్.వి.సుబ్బారెడ్డి

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

ప్రజాశక్తి - పెదకాకాని

పశుపోషణ దారులు సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కలిగి ఉండాలని డాక్టర్ ఎస్.వి.సుబ్బారెడ్డి అన్నారు. వర్షాకాలంలో పశువులు తడి నేలల్లో తిరగటం వల్ల ఫుట్ రాట్ అనే వ్యాధిన బారిన పడతాయన్నారు. పోషణ దారులు వెంటనే గుర్తించకపోతే గిట్టల్లో ఇన్ఫెక్షన్ చేరి కాలి వాపులు వచ్చి నడవలేని పరిస్థితి చేరుకుంటాయని తద్వారా పాల దిగుబడి తగ్గుతుందని తెలిపారు. సంచార వైద్యశాల డాక్టర్ బి.వి.వి.సత్యనారాయణమూర్తి మాట్లాడుతూ పశువులు లెగవలేని స్థితిలో ఉన్నప్పుడు 1962 నెంబర్‌కు ఫోన్ చేస్తే ఇంటి వద్దకే వచ్చి వైద్యం చేస్తామన్నారు. మెరుగైన వైద్యం కోసం దగ్గర్లోని హాస్పటల్ కూడా పశువులను తరలించడం జరుగుతుందని తెలియజేశారు. పశుపోషణదారులు ఎప్పటికప్పుడు వ్యాక్సిన్లు వేయించాలన్నారు.

అవార్డును అందుకుంటున్న బ్రహ్మానంద రెడ్డి

ఆనందరెడ్డికి జాతీయ పర్యావరణ అవార్డు

ప్రజాశక్తి - మంగళగిరి

రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా సౌత్ ఇండియా ఇన్చార్జ్, ఆంధ్రప్రదేశ్ అధ్యక్షులు కొమ్మారెడ్డి బ్రహ్మానంద రెడ్డి జాతీయ పర్యావరణ అవార్డు అందుకున్నారు. కర్ణాటక రాష్ట్రం బెంగళూరు టౌన్ హాల్లో జాతీయ పర్యావరణ సంస్థ ఆధ్వర్యంలో శనివారం జరిగిన జాతీయ పర్యావరణ అవార్డుల మహోత్సవ సభలో కేంద్ర సామాజిక న్యాయం, సాధికారిక శాఖ సహాయ మంత్రి రాందాస్ అథవాలే చేతుల మీదగా అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా బ్రహ్మానంద రెడ్డి మాట్లాడుతూ జాతీయ పర్యావరణ అవార్డు అందుకోవటం చాలా సంతోషంగా ఉందని, భవిష్యత్తులో పర్యావరణం పరిరక్షణకు మరిన్ని కార్యక్రమాలు చేపడతమన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ పర్యావరణ సంస్థ చైర్మన్ విజయరాజు ధమాల్, కర్ణాటక జాతీయ పర్యావరణ సంస్థ అధ్యక్షులు ఎ.కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కిమ్స్‌లో ఫిజియోథెరపీ సెంటర్ ప్రారంభం

ప్రజాశక్తి - తెనాలి

స్థానిక గంగానమ్మ పేట కిమ్స్ హాస్పిటల్‌లో జనసేన పార్టీ నాయకులు డాక్టర్ బండారు రవికాంత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన యాక్టివ్ లైఫ్ ఫిజియో కేర్ అండ్ ఇన్ పేషెంట్ రీహాబిలిటేషన్ సెంటర్‌ను రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎముకలు, కీళ్ళకు సంబంధించి ఆపరేషన్ తరువాత ఫిజియోథెరపీ అనివార్యమన్నారు. అలాగే చిన్నపిల్లలలో కనిపించే ఆటిజం వంటి సమస్యలకు ఫిజియోథెరపీ ఎంతగానో దోహదం చేస్తుందన్నారు. పట్టణంలో అత్యాధునిక పరికరాలతో ఫిజియోథెరపీ ఇన్ పేషెంట్ విభాగాన్ని అందుబాటులోకి తెచ్చిన డాక్టర్ రవికాంత్, డాక్టర్ చిత్ర, డాక్టర్ సందీప్ బృందాన్ని ఆయన అభినందించారు. కార్యక్రమంలో డాక్టర్ అనిల్ కుమార్, హాస్పిటల్ వైద్య బృందం పాల్గొన్నారు.

వైద్యులతో మాట్లాడుతున్న మంత్రి

సమావేశంలో నాయకులు

104 ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి

- కనీస వేతనాలు అమలు చేయాలి : సిఐటియు పల్నాడు జిల్లా ఉపాధ్యక్షులు గుంటూరు విజయ్‌కుమార్
- ఉద్యోగ భద్రత కల్పించాలి : యూనియన్ జిల్లా అధ్యక్షులు కోటిరెడ్డి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

గౌరవ వేతనం తీసుకుంటూ గ్రామీణ ప్రాంత ప్రజలకు విశేష సేవలు అందిస్తున్న 104 ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించి పెండింగ్ వేతనాలు చెల్లించి కనీస వేతన విధానం అమలు చేయాలని సిఐటియు పల్నాడు జిల్లా ఉపాధ్యక్షులు గుంటూరు విజయ్ కుమార్ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆదివారం కోటప్పకొండ రోడ్డులోని కార్యాలయంలో ఏపి 104 ఎంఎంయు ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) పల్నాడు జిల్లా కమిటీ సమావేశం జరిగింది. విజయ్ కుమార్ మాట్లాడుతూ గతంలో అరబిందో యాజమాన్యం నిర్వహించిన 104 సర్వీసులను కొద్ది రోజుల క్రితం భవ్య హెల్త్ సర్వీస్ ప్రైవేట్ లిమిటెడ్‌కు బదలాయించిందని, భవ్య యాజమాన్యం పరిధిలోకి రాక ముందు అరబిందో కంపెనీ ఇవ్వాల్సిన 2 నెలల వేతనాలు, ఇతర బకాయిలు ప్రభుత్వం చెల్లించాలన్నారు. యూనియన్ పల్నాడు జిల్లా అధ్యక్షులు డి.కోటిరెడ్డి మాట్లాడుతూ గత 5 ఏళ్లుగా 104 వాహనాలు మరమ్మతులకు నోచుకోలేదని తక్షణమే మరమ్మతులు నిర్వహించాలని అవసరమైన ప్రాంతాలలో నూతన వాహనాలను ఏర్పాటు చేయాలన్నారు. 104 వాహనాలలో గర్భిణీలకు పరీక్షలు చేస్తున్నామని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు లేని ప్రాంతాలలో వైద్య సిబ్బంది వాహనం లోనే సేవలు అందిస్తున్నామని ఈ నేపథ్యంలో 104 వాహనాలలో క్షయ పరీక్షలకు సంబదించిన నమూనాల రవాణా చేయడం ప్రమాదకరమని ఈ ప్రక్రియపై ప్రభుత్వం, భవ్య సంస్థ పునరాలోచన చేయాలన్నారు. అనంతరం యూనియన్ పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శిగా డి.బాలును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కోశాధికారి జిలాని, వైస్ ప్రెసిడెంట్ ఎస్.కె.సుభాని, 104 వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

పెన్షన్లు అందచేస్తున్న అవోపా ప్రతినిధులు

అవోపా ఆధ్వర్యంలో పెన్షన్లు పంపిణీ

ప్రజాశక్తి-గుంటూరు

స్థానిక అరండల్‌పేటలోని అవోప కార్యాలయంలో ఆదివారం అవోపా అధ్యక్షులు కేవీ బ్రహ్మం అధ్యక్షతన 108 మంది పేదలకు పెన్షన్లు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో డాక్టర్ వేమూరి నాగశంకర్, చార్టెడ్ అకౌంటెంట్ పులికొండ పిచ్చయ్య, అవోప రాష్ట్ర అధ్యక్షుడు తటపర్తి రాంబాబు పాల్గొన్నారు. వేమూరి నాగశంకర్ మాట్లాడుతూ అవోపా ఆధ్వర్యంలో ప్రతినెలా 108 మంది పేదలకు ఒక్కొక్కరికి రూ.500ల చొప్పున పెన్షన్ ఇవ్వటం, విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు ఇవ్వడం అభినందనీయమని అన్నారు. ఆరోగ్యపరంగా వివిధ వయసుల వారు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఆహార అలవాట్లు గురించి వివరించారు. పులికొండ పిచ్చయ్య మాట్లాడుతూ అవోపా ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించి పేదలకు ఉచితంగా మందులు అందించడం, ప్రతివారం గోసేవ నిర్వహించటం అభినందనీయమన్నారు. తటవర్తి రాంబాబు మాట్లాడుతూ అవోపా శాఖల ద్వారా విద్య వైద్యము ఉపాధి అంశాలలో రాష్ట్రస్థాయిలో వివిధ పథకాలు చేపడుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో అవోప ట్రెజరర్ మహంకాళి శ్రీనివాసరావు, పెన్షన్ కన్వీనర్ వెంకట్రావు, స్వామిగుప్తా, మిరియాల మోహన్‌రావు, అమరా రమేష్, టీవీ రమణ పాల్గొన్నారు.

మెరుగైన విద్యాబోధనతోనే ఉత్తమ ఫలితాలు

- ఇంటర్మీడియట్ మొదటి ఏడాది ఫలితాలలో 13వ స్థానం, ద్వితీయ సంవత్సర ఫలితాలలో 12వ స్థానం
- 'ప్రజాశక్తి'తో పల్నాడు జిల్లా డిఐఇఒ ఎం. నీలావతిదేవి

మెరుగైన విద్యాబోధన-ఉత్తమ ఫలితాలు సాధన దిశగా చర్యలు చేపడుతున్నామని బోర్డు ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ నిబంధనలు ప్రతి కళాశాల తప్పనిసరిగా పాటించాలని నిబంధనలు పాటించని కళాశాల యాజమాన్యాలపై చర్యలు తీసుకుంటామని జిల్లా ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ అధికారిణి (డిఐఇఓ) ఎం.నీలావతి దేవి అన్నారు. ఇంటర్మీడియట్ విద్యార్థులకు మెరుగైన విద్యా బోధన అందించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. 2025-26 విద్యా సంవత్సరంలో ఉత్తమ ఫలితాలు సాధించేందుకు ఇప్పటి నుండే ప్రణాళికను రూపొందించినట్లు వెల్లడించారు. ప్రజాశక్తికి ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో ఆమె మరిన్ని వివరాలు వెల్లడించారు.

పల్నాడు జిల్లాలో ఎన్ని జూనియర్ కళాశాలలు ఉన్నాయి?

జిల్లాలో మొత్తం 77 జూనియర్ కళాశాలలో ఉన్నాయి. ఇందులో 24 కస్తూర్బాగాంధీ బాలికా విద్యాలయాలు, 23 ప్రైవేటు జూనియర్ కళాశాలలు, 14 ఏపి మోడల్ స్కూల్ కళాశాలలు, 9 ప్రభుత్వ జూనియర్ కళాశాలలు, 6 ఏపి సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలలు, 1 ఏపి రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలలున్నాయి.

గతేడాది కంటే ఈ ఏడాది ఇంటర్మీడియట్‌లో ప్రవేశాల సంఖ్య పెరిగిందా?

ప్రస్తుత ఆడ, మగ అనే తేడా లేకుండా ప్రతి ఒక్కరికి ఉపాధి అవకాశాలు మెరుగ్గా ఉన్న నేపథ్యంతో పాటు అక్షరాస్యత యొక్క ఆవశ్యకత తెలుసుకున్న విద్యార్థులు తల్లిదండ్రులు ఎస్.ఎస్.సి అనంతరం ఇంటర్మీడియట్ వైపు మొగ్గుచూపుతున్నారు.ఏ ఏడాదికాయేడు ఇంటర్మీడియట్ లో ప్రవేశాల సంఖ్య పెరుగుతూనే ఉంది.

ఈ ఏడాది ఇంటర్మీడియట్ విద్యలో మార్పులు, కొత్త కోర్సులు ప్రవేశపెట్టారా?

కొత్తగా కోర్సులు ప్రవేశపెట్టడం ఏం లేదు. ఉన్న కోర్సులలో బైపిసి గ్రూపుకు సంబంధించి బోటని, జువాలజీ రెండు సబ్జెక్ట్ లను కలిపి బయాలజీగా ఒక సబ్జెక్టు, అదేవిధంగా ఎంపిసి గ్రూపుకు సంబంధించి మాథ్స్-ఏ, మాథ్స్-బి లను కలిపి మాథ్స సబ్జెక్టు గా మార్చడంతో పాటు నూతనంగా సిబిఎస్ సి సిలబస్ ప్రవేశ పెట్టడం జరిగింది.

ఫలితాల సాధన, ఉత్తీర్ణత శాతం ప్రకారం రాష్ట్రంలో పల్నాడు జిల్లా స్థానం?

ఇంటర్మీడియట్ మొదటి ఏడాది 16120 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 10495 పాసయ్యారు. కాగా 65 ఉత్తీర్ణత సాధించి రాష్ట్రంలో 13 స్థానంలో నిలిచింది.అదేవిధంగా ద్వితీయ ఏడాది పరీక్షలు 12622 మంది పరీక్షలు రాయగా 10301 మంది పాస్ కాగా 82 శాతం ఉత్తీర్ణత సాధించి రాష్ట్రంలో 12 వ స్థానంలో నిలిచింది. మొదటి ఏడాది 464, ద్వితీయ ఏడాది 991 అత్యధిక మార్కులుగా నమోదు అయ్యాయి.

ఇంటర్మీడియట్ ఉత్తీర్ణత శాతం పెంచేందుకు ఎటువంటి చర్యలు తీసుకుంటున్నారు?

ఉత్తమ ఫలితాల సాధనకు మెరుగైన బోధన విధానాలే దోహదం చేస్తాయి. 211 రోజుల ప్రణాళికతో బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ సూచించిన సమయం లోగా బోధన ప్రక్రియ పూర్తి చేసి విద్యార్థులకు వారాంతపు పరీక్షలు నిర్వహించడం ద్వారా విద్యార్థుల సామర్థ్యం

ఇంటర్మీడియట్ విద్యార్థులకు పంపిణీ చేయడానికి సిద్ధంగా ఉన్న పాఠ్య, నోటు పుస్తకాలు

తెలుసుకుని వెనుకబడిన విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ ప్రత్యేక తరగతులు నిర్వహించి ఉత్తీర్ణత శాతం పెంచేందుకు కఅషి చేస్తాం.

కార్పొరేట్, ప్రైవేటు జూనియర్ కళాశాలలు నిబంధనలు పాటించడం లేదని, అధిక ఫీజులు వసూళ్లపై ఫిర్యాదులున్నాయి కదా?

ఎప్పటికప్పుడు కళాశాలను తనిఖీ చేస్తున్నాం. యాజమాన్యాలకు నిబంధనలు వివరించి నిబంధనలు పాటించని అదేవిధంగా ఇంటర్మీడియట్ బోర్డు నిబంధనలు ఉల్లంఘించిన కళాశాలలకు నోటీసులు జారీ చేసి విచారణ చేపట్టడం జరిగింది. నిర్దేశించిన ఫీజులు మాత్రమే వసూలు చేయాలి. అధిక ఫీజులు వసూలు చేసినట్లు ఫిర్యాదులు వస్తే సంబందిత కళాశాలపై చర్యలు తీసుకుంటాం.

విద్యా సంవత్సరం ప్రారంభం అయింది? పుస్తకాలు అందుబాటులో ఉన్నాయా?

అడ్మిషన్ల ప్రక్రియ పూర్తవ్వగానే ఇంటర్మీడియట్ విద్యార్థులకు పాఠ్య, నోటు పుస్తకాలను ఇప్పటికే 100 శాతం పంపిణీ చేయడం జరిగింది. ఇతర జిల్లాల నుండి ఇంకా ఎవరైనా విద్యార్థులు పల్నాడు జిల్లాలో అడ్మిషన్ల కోసం వస్తే ఉన్నతాధికారులకు నివేదించి అందజేస్తాం.

అధ్యాపకుల కొరత ఏమైనా ఉందా?

అధ్యాపకుల కొరత ఏమి లేదు. అన్ని సబ్జెక్టులకు పూర్తి స్థాయిలో అనుభవం, అర్హత కలిగిన అధ్యాపకులు ఉన్నారు. ప్రస్తుత విద్యా సంవత్సరంలో ఉత్తమ ఫలితాలు సాధించి రాష్ట్రంలో పల్నాడు జిల్లాకు గుర్తింపు తీసుకువచ్చేందుకు కృషి చేస్తాం.

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా

కొంచం సౌండ్ తగ్గించండి ప్లీజ్..

- బాణసంచా శబ్దాలతో హడలిపోతున్న ప్రజలు
- అధిక ధ్వనితో విసుగుచెందుతున్న స్థానికులు
- లౌడ్ స్పీకర్లను నియంత్రించాలంటున్న స్థానికులు
- చట్టాలున్నా అమలుకాని వైనం

బాణాసంచా పేలుళ్లు

ప్రజాశక్తి - మాచర్ల రూరల్

పగలంతా పనులు చేసుకొని రాత్రి పూట ఆదమర్చి నిద్రిస్తున్న వేళ ఆకాశం నుండి పిడుగులు పడ్డట్టు పెద్ద పెద్ద శబ్ధాలతో బాణాసంచా మోతలు పట్టణ ప్రజలను నిద్రలేకుండా చేస్తున్నాయి. గతంలో రాజకీయ పెద్ద నాయకుల పుట్టిన రోజు సందర్భంగా అనుచరులు అర్ధరాత్రి బాణాసంచా కాల్చి సంబరాలు చేసేవారు. నేడు పది మంది స్నేహితులుంటే చాలు అర్ధరాత్రి 12 గంటలకు రోడ్లుపై అడ్డంగా బైకులుపెట్టి, వాటి పై కేక్ కట్ చేసి, పెద్ద ఎత్తున టపాసులు పేలుస్తున్నారు. తారా జువ్వలు ఝుయ్.. ఝుయ్ మంటూ శబ్దం చేస్తూ ఆశాశంలో కి దూసుకుపోయి పెద్ద శబ్దంతో పేలుళ్ళు సృష్టిస్తున్నాయి. 20 షాట్స్, 50 షాట్స్ అని, టపాకాయల వలలు, తాడు, బుల్లెట్ బాంబులు పేలుస్తూ హంగామా చేస్తున్నారు. ఆ పేలుళ్ల శబ్ధాలతో చిన్నారులు అర్ధరాత్రి నిద్ర నుండి ఉలిక్కిపడి లేచి, ఏడుపు లంకించుకుంటున్నారు. దాంతో కుటుంబం మొత్తానికి నిద్రకు భంగం ఏర్పడుతుంది. ముఖ్యంగా అనేక వైద్యశాలకు 100-200 మీటర్ల దూరంలోని ప్రధాన సెంటర్‌ల్లో పుట్టినరోజు వేడుకలు పేరుతో పెద్ద ఎత్తున బాణాసంచా కాలుస్తున్నారు. దాంతో రోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. 55 డెసిబెల్స్ కు పైబడి ఉండే మోతలు మానవ ఆరోగ్యానికి హానికరమని వైద్యులు చెబుతున్నా, అధిక ధ్వనితో ప్రతి రోజు పట్టణంలో ఏదో మూల పుట్టినరోజు టపాసులు పేలుతున్నాయి. అలానే అర్ధరాత్రి, తెల్లవారుజాము పెళ్ళిల్లు సమయంలో ఊరిగింపు, తాళి కట్టే ముహూర్తం సమయాల్లో పెద్ద ఎత్తున టపాకాయలు కాలుస్తున్నారు. ఎవరెవరో సంతోషం కోసం బాణాసంచా శబ్ధాలకు పట్టణ ప్రజలు హడలిపోతున్నారు.

చికాకు పెడుతున్న మత కార్యక్రమాల లౌడ్‌స్పీకర్లు..

తెల్లవారుజామున 5 గంటలకు వివిధ మతాల కార్యక్రమాలకు సంబంధించి మైకులు అధిక సౌండ్‌తో వినిపిస్తాయి. తెల్లవారుజామున ప్రజలంతా మంచి నిద్రలో ఉంటారు. అర్ధరాత్రి సమయంలోకూడా లౌడ్‌స్పీకర్లు ద్వారా ప్రజలను చికాకు పెడుతున్నారు. ఈ ధ్వని కారణంగా స్థానికుల నిద్రకు భంగం ఏర్పడుతుంది. ఇక పండగలు, జాతర్లు, వివాహ, రాజకీయ ఊరేగింపుల సమయంలో చెప్పే పనేలేదు.. డీజే సౌండ్ సిస్టంతో ప్రజల గుండెలు అదిరేలా పాటలు వినిపిస్తాయి. తమ చర్యలు వలన ప్రజలకు ఇబ్బంది కలుగుతుందేమోనని వీరెవరూ ఆలోచన చేయరు.. తమ ఆనందమే ప్రధానమని భావనతో వ్యవహరిస్తూంటారు.

చట్టాలున్నా.. అమలు శూన్యం..

శబ్ద కాలుష్యాన్ని నియంత్రించడానికి బాణాసంచా, లౌడ్‌స్పీకర్లకు వ్యతిరేకంగా భారత ప్రభుత్వం నియమ నిబంధనలు విధించింది. నివాస ప్రాంతాల్లో పగలుపూట శబ్ద ప్రమాణం 55 డెసిబెల్స్ , రాత్రి పూట 45 డెసిబెల్స్ కి మించి శబ్ధం చేయరాదు. ఏదైనా లౌడ్ స్పీకర్‌ను అధికారుల అనుమతించిన తర్వాత మాత్రమే ఉపయోగించాలి, అలాంటి లౌడ్ స్పీకర్‌ను రాత్రి 10 గంటల నుండి ఉదయం 6 గంటల వరకు ఉపయోగించకూడదు. ఏదైనా ఆసుపత్రి, పాఠశాలలు, విద్యాలయాలు, కోర్టు ప్రాంగణాల నుండి 100 మీటర్ల విస్తీర్ణంలో నిశ్శబ్ద ప్రాంతంగా ప్రకటించబడాలని, 100 మీటర్ల పరిధిలో కనీస శబ్దం విడుదల చేయకూడదని కూడా ఈ నియమం పేర్కొంది. ఈ నిబంధనలను ఉల్లంఘించిన వారు శిక్ష, జరిమానాకు గురవుతారు. అధిక శబ్ధం కేవలం చిరాకు తెప్పించడం మాత్రమే కాదు, ప్రజలపై తీవ్రమైన మానసిక ఒత్తిడిని కూడా కలిగిస్తుందని నిపుణులు చెబుతున్నారు. అయితే ఈ నిబంధనలు మాచర్ల పట్టణంలో అమలు కావటం లేదు. ఇష్టారీతిన లౌడ్ స్పీకర్లు వినియోగిస్తున్నారు. రాత్రుళ్ళు అసలు బాణా సంచా కాల్చకూడదనే నిబంధన వుంది. అయినా యదేచ్ఛగా పెద్ద శబ్ధాలు చేసే టపాసులు కాలుస్తున్నారు. సంబంధిత అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోక పోవటంతో ఇష్టారీతిన అధిక ధ్వనితో ప్రజల ప్రాణాలను తోడేస్తున్నారు. ఆ పదిమంది ఆనందం కోసం తామంతా ఎందుకు ఇబ్బంది పడాలని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. పుట్టినరోజుల, ముహూర్తం పేరుతో అర్ధరాత్రి టపాసులు కాల్చే వారిని శిక్షించాలని, మత పరమైన మందిరాల నుండి వచ్చే సౌండ్‌ను తగ్గించాలని స్థానికులు కోరుతున్నారు.